కర్నూలు | నంద్యాల వార్త

20 నవంబర్ , 2024 బుధవారం పేజీలు 4

కర్నూలు రైల్వేస్టేషన్‌ను పరిశీలించిన.. మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్

కర్నూలు విద్య, నవంబర్ 19, ప్రభాతవార్తః

రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ కర్నూలు రైల్వేస్టేషన్ సందర్శించి రైల్వేస్టేషన్ నందు జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో స్టేషన్ ప్రధాన ద్వారం ఎదుట టీజీవి గ్రూప్ సంస్థల అధ్వర యంలో ఏర్పాటుచేసిన ఫౌంటేన్‌ను అభివృద్ధి పనుల్లో భాగంగా తొలగించడం జరిగింది. నూతన మరోక ఫౌంటేన్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన అనువైన స్థలాన్ని టీజీ వెంకటేష్ పరిశీలించారు. ఆధునిక విదేశీ పరిజ్ఞానంతో ఏర్పాటు చేయబోతున్నటువంటి ఫౌంటేన్ రైల్వే ప్రయాణికులకు ఆహ్లాదాన్ని ఇచ్చేందుకు దోహదం చేస్తుందని టీజీ వెంకటేష్ అన్నారు. కర్నూలు రైల్వేస్టేషన్ అబివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని ఈసందర్భంగా ఆయన హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో రైల్వే కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ మున్నోజీరావు, ఇంజనీర్ శివకుమార్, రైల్వే సిఐ శ్రీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన... చర్యలు తప్పవు

- సీఐ వెంకటచలపతి

హోళగుంద, నవంబర్19, ప్రభాతవార్త:

ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆలూరు సీఐ వెంకటచలపతి అన్నారు. ఈ సందర్భంగా హోళగుంద పోలీస్‌స్టేషన్ నందు పలు రికార్డులను పరిశీలించి కేసుల యొక్క వివరాలను తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన మట్కాబీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. మట్కా రాయడం, నిర్వహించడం చట్టరీత్య నేరమని అలాంటి వారి పై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే అక్రమ కరా ్ణటక మద్యం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి తమ కుటుంబాలను నాశనం చేసుకోవద్దని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హోళగుంద బాలనరసింహులు, ట్రైనీ ఎస్ఐ మహబూబ్ బాషా, కానిస్టేబుళ్లు గురు, అనిల్, నాయక్, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగ పంట తడవకుండ షెడ్ ఏర్పాటుకు.. ప్రతిపాదనలు

: మార్కెట్‌యార్డులో వేరుశనగ పంట తడవకుండ గాల్వనియం షెడ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు: జిల్లా కలెక్టర్

ఆదోని,నవంబరు 19, ప్రభాతవార్త :

వ్యవసాయ మార్కెట్‌యార్డులో వేరుశనగ పంట వర్షానికి తడవకుండ రూ.14కోట్లతో గాల్వనియం షెడ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి రంజిత్‌భాషా పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డును కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్‌యార్డులో గాల్వనియం షెడ్ ఏర్పాటు విషయంపై కమీషనర్‌తో మాట్లాడి త్వరితగతిన ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. యార్డులో డ్రైనేజీ అభివృద్ధి చేసేవిధంగా అలాగే సమస్యలుంటే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ తొలుత వేరుశనగ పంట పండించిన రైతు శేఖర్‌తో ముచ్చటిస్తూ ఎన్ని ఎకరాల్లో పంట పండించారు ఎకరానికి ఎంత పెట్టుబడి పెట్టారు,ఎకరానికి ఎన్ని క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పత్తి పంటను పరిశీలిస్తూ అక్కడే ఉన్న రైతుతో కలెక్టర్ మాట్లాడుతూ పంట సాగు, పెట్టుబడి, దిగుబడి, ఆదాయం వివరాలను అడిగి తెలుసుకున్నారు. పత్తి పంటను సిసిఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా)కు అమ్ముకుంటే లాభం మరింత ఎక్కువగా వస్తుందని కలెక్టర్ రైతుకు సూచించారు. రైతులకు లబ్ది చేకూరే విధంగా పత్తిని సిసిఐ ద్వారా అమ్ముకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య,సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, మార్కెట్‌యార్డు సెక్రటరీ రామ్‌మోహన్ రెడ్డి,మార్కెటింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి దారుణ హత్య..!

బనగానపల్లె, నవంబర్19, ప్రభాతవార్త:

బనగానపల్లె పట్టణంలోని కొండపేట కాలనీ చాకలి వీధికి చెందిన చిలకన్న గారి శ్రీరాములు(44) అనే వ్యక్తి మంగళవారం హత్యకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే చాకలి వీధికి చెందిన శ్రీరాముల పై గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడిచేశారు. దీంతో శ్రీరాములు రక్తగాయాలతో సంఘటన స్థలంలోనే పడిపోయాడు. ఈ విషయం తెలుసుక్కు బనగానపల్లె సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ దుగ్గిరెడ్డిలు సంఘటన స్థలానికి చేరుకుని రక్తగాయాలతో ఉన్న శ్రీరాములును 108 వాహనంలో బనగానపల్లె ప్రభుత్వాసుప్రతికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే శ్రీరాములు మార్గమధ్యం లోనే మృతి చెందాడు. దీని పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రభుత్వాసుపత్రికి చేరుకుని శ్రీరాములు భౌతికకాయాన్ని సందర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

11 గంటలు దాటినా కార్యాలయానికి రాని సబ్ రిజిష్టర్

- సమయపాలన పాటించని నంద్యాల సబ్ రిజిష్టర్

నంద్యాల, నవంబర్ 19, ప్రభాతవార్తః

ఉదయం 11 గంటల దాటిన కూడ నంద్యాల సబ్ రిజిష్టర్ కార్యాలయానికి సబ్ రిజిష్టర్ సత్తార్ అహమ్మద్ రాకపోవడంతో రిజిష్టర్ దారులు ఇబ్బందులు పడ్డారు. మూడు రోజుల నుండి ఇదే తంతు వ్యవహరిస్తు కార్యాలయానికి ఆలస్యంగా రావడంతో రిజిస్ట్రేషన్ దారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రిజిస్ట్రేషన్ దారులు అడిగితే కలెక్టర్ చాంబర్‌కు వెళ్లానంటూ సాకులు చెబుతూ రిజిస్ట్రేషన్ దారులకు నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. మరి ఆ సబ్ రిజిష్టర్ విధులు ఎక్కడ నిర్వహిస్తున్నారో అర్థం కాక రిజిష్ట్రర్ దారులు లబోదిబోమంటూరు. సోమవారం ప్రజాసమస్యల పరిష్కారవేదిక సాకుచెప్పుకునే కార్యాలయానికి ధుమ్మాకొడుతున్నారు. మాములు రోజుల్లో కూడ అధికారి కార్యాలయం నుండి మధ్య మధ్యలో లేచి ఎక్కడి వెళ్తాడో తెలియని పరిస్థితుల్లో సత్తార్ అహమ్మద్ పనితీరు కొనసాగిస్తున్నారు. ఇదేమిటని రిజిష్ట్రర్ దారులు సిబ్బందిని అడిగితే డ్యూటిపై బయటకు వెళ్లారని లేదా కలెక్టర్ విడియోకాన్ఫరెన్స్ కోసమని చెబుతున్నారని రిజిష్టర్ దారులు ఆరోపిస్తున్నారు. ఇది కొత్తగా వచ్చిన నంద్యాల సబ్ రిజిస్ట్రార్ పనితీరు గురించి ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేసినా ఎలాంటి చలనం లేదని రిజిష్టర్ దారులు మండిపడుతున్నారు. ఎక్కడో దూర ప్రాంతాల నుండి కార్యాలయానికి వస్తే అధికారి లేకపోవడం పెద్ద సమస్యగా మారిందని వాపోతున్నారు. సబ్ రిజిష్టర్ పనితీరుపట్ట జిల్లా కలెక్టరు స్పందించి చర్యలు తీసుకోవాలని రిజిష్టర్‌దారులు తెలిపారు.

రైతులకు ఉపయోగపడే.. రహదారి పనులు చేపట్టండి

- టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి

మిడుతూరు, నవంబర్19, ప్రభాతవార్త;

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద చేపడుతున్న పనులు రైతుల రహదారులకు ఉపయోగపడేవిధంగా చేపట్టాలని ఎన్ఆర్ఈజీఎస్ అధికారులను మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి కోరారు. మండల అభివృద్ధి కార్యాలయంలో సామాజిక తనికీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన ఆర్ఈజీఎస్ కింద కోట్లాది రూపాయలతో పనులు చేపడుతున్నారని, అయితే రైతులకు పొలాలకు వెళ్లే రహదారుల పనులు కూడా చేపట్టాలని కోరారు. పొలాలు వెళ్లే రహదారులకు ఇరువైపులా విపరీతంగా కంపచెట్లు పెరిగిపోయి రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా ఉందన్నారు. రహదారుల్లో వర్షం పడినప్పుడు బురద నిల్వ చేరి ధాన్యం తరలించేందుకు చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. ఈ రహదారుల మరమ్మతులు కూడా చేపడితే రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ పనులు చేపట్టాలని స్థానిక అధికారులు దృష్టికి తీసుకెళ్లిన మాకు ఇలాంటి పనులు చేపట్టడానికి అనుమతులు లేవని అంటున్నారని, ఇప్పటికైనా రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పొలాలకు వెళ్లే రహదారుల పనులు ఉపయోగపడేలా విధంగా చేపట్టాలన్నారు. అందుకు అధికారులు వెంటనే అనుమతులు ఇవ్వాలని కోరారు. దీనికి సంబంధించిన వినతి పత్రాన్ని కాతా రమేష్‌రెడ్డి అధికారులకు అందజేశారు.

జాతీయ రహదారి నిర్మాణం పూర్తికి సహకరించండి : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

పాములపాడు, నవంబర్ 19, ప్రభాతవార్తః

జాతీయ రహదారుల నిర్మాణాల పూర్తికి ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టరు రాజకుమారి అన్నారు. మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టరు విష్ణు చరణ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ పాములపాడు మండలంలోని జాతీయ రహదారి 340సి నిర్మాణ పనులను నేషనల్‌హైవే అధికారుల బృందంతో పర్యవేక్షించారు. నేషనల్ హైవే నిర్మాణ పనుల్లో భాగంగా సమస్యాత్మక ప్రాంతాల్లో పరిశీలించి బాధితులతో జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా మాట్లాడారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జాతీయ రహదారి నాలుగువరసల రహదారి నిర్మాణానికి సంబంధించి రహదారి విస్తరణలో భాగంగా కొన్ని ప్రదేశాల్లో జాతీయ నాయకుల విగ్రహాలు, ప్రార్థన మందిరాలు, గృహాలు, ఫ్లక్చర్లు, ప్రైవేట్‌స్థలాలు తదితర నిర్మాణాలకు సంబంధించి క్లెయిమ్స్ కూడ వారం రోజుల్లో బాధితులకు పరిహారం చెల్లించి సంబంధిత భూములు స్వాధీనం చేసుకొని నేషనల్ హైవే అధికారులకు అప్పగిస్తామని స్పష్టం చేశారు. రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని గుత్తేదారుకు అదేశించారు. బాధితులు ప్రతి ఒక్కరు సహకరించి జాతీయ రహదారి నిర్మాణం పూర్తికి అన్నివిధాలుగా సహకరించాలని పేర్కొన్నారు. 2025 అక్టోబర్ వరకు సమయం ఉందని అయినప్పటికి సంబంధిత కాంట్రాక్టర్ వచ్చే ఏడాది మారి ్చ నాటికి పూర్తిచేసి రహదారిని అప్పగించేందుకు అంగీకరించారని తెలిపారు. ఈ జాతీయ రహదారి పూర్తి అయితే కర్నూలు, నంద్యాల, ప్రకాశం జిల్లాకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందన్నారు. అలాగే రాష్ట్ర రాజధాని అమరావతికి వెళ్లెందుకు కూడ ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. తక్కువ సమయంలో సుదూర ప్రాంతాలకు వెళ్లె అవకాశం ఉందన్నారు. నందికోట్కూరు, జూపాడుబంగ్లా, పాములపాడు, ఆత్మకూరు మండలాల్లో ఫ్లక్చర్లు కోల్పోయిన వారికి చట్ట ప్రకారం నష్టపరిహారం తప్పనిసరిగా చెల్లిస్తామని వెల్లడించారు. జిల్లా యంత్రాంగం బాధితుల సమస్యలపై ప్రత్యేక చర్య తీసుకుంటుందని పేర్కొన్నారు. వీరి వెంట ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, తహశీల్దార్ సుభద్రమ్మ, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంఈఓ బాలాజీ నాయక్, ఆత్మకూరు సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐ సురేష్‌బాబు, జాతీయ రహదారి అధికారులున్నారు.

కార్తీకమాస వనభోజన మహోత్సవంలో పాల్గొనాలని మంత్రి బీసీకి ఆహ్వానం

బనగానపల్లెరూరల్, నవంబర్19, ప్రభాతవార్త:

ఆ పరమశివుడికి ఎంతో ప్రీతికరమైన కార్తీకమాసాన్ని పురస్కరించుకుని శ్రీకృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం ఆధ్వర యంలో మండలస్థాయి వనభోజన కార యక్రమం ఈనెల 24వ తేది ఆదివారం పట్టణంలోని సా ్థనిక కాశయ ్య తోట నిర్వహించనున్నారు. ఇందులో భాగంగానే మంగళవారం విజయవాడలోని డీవీ మ్యానర్‌లో రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని బలిజ సంఘం సభ్యులు కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం నిర్వహించనున్న వనభోజన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై అతిద్యాన్ని స్వీకరించాలని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ప్రత్యేకంగా ఆహ్వానించామన్నారు. ఈ మేరకు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ వనభోజన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరవుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం యువజన నాయకులు మోపూరి మనోజ్ కుమార్, వార్త జి.వి.సుబ్బయ్య, ది రిటైల్ మండి మర్చంట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జి.వి.కృష్ణ పాల్గొన్నారు.

హోంశాఖకు రూ 8495కోట్ల కంటే.. అదికంగా పెంచండి

నంద్యాల,నవంబరు 19, ప్రభాతవార్తప్రతినిది

రాష్ట్ర బర్జెట్‌లో హోంశాఖకు రూ 8495 కోట్లు ఇచ్చారు దానిని ఇంకా పెంచాలని అళ్ల్లగడ్డ యంయల్ఎ భూమా అఖిలప్రియ కోరారు.మంగలవారము అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమమంలో అళ్లగడ్డ యంయల్ఎ భూమా అఖిలప్రియ మాట్లాడుతూ తాను ఈరోజు నా నియోజక వర్గ సమస్య గురించి మాట్లాడటము లేదు ఇది రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు ఉపయోగపడుతుందని చెప్పారు. మనము బర్జెట్‌లో హోం శాఖకు రూ 8495కోట్లు మాత్రమే కేటాయించామని దానిని ఇంకా పెంచాలని కోరారు.నా అలోచన దేశంలోనే డిఫెన్స్‌కి రాష్ట్రంలో పోలీసులకు సరిపోయేంత బర్జెట్ ఇవ్వవలసిన అవసరము ఎంతైనా ఉందన్నారు. చాలా నియోజక వర్గాల్లో నాతో పాటు ఎమ్మెల్యేలందరూ సంతోషిస్తారి చెపాపరు. ఉఎందుకుంటే పోలీసు డిపార్ట్మెంటు వెహికల్స్ సరిగ్గాలేవు. రిసేర్లు రావడము వాటిని రిపేర్లకు కూడా వేరే వారిని అడిగే పరిస్తితి రాకూడదని అడుగుతున్నాని అన్నారు.గతంలో బ్రిటీష్ వారు కట్టిన పోలీసుస్టేషన్‌ల్లో ఇంకా కొంత మంది ఉద్యోగాలు చేస్తున్నారు. అళ్లగడ్డ నియోజక వర్గంలోని చాగలమర్రి మండలంలో పోలీసు స్టేషన్ లో కూర్చొని ఉద్యోగముచే యాలంటే ఎక్కడ పైకప్పు ఊడి పడుతుందో అన్నట్లుగా స్టేషన్‌లు ఉన్నాయన్నారు. అందుకోసమినర ఇంకా కూడా బర్జెట పెంచాలని కోరుతున్నారు. గత ఐదు సంవత్సరాల్లో జరగిని దాడులు మహిళలపై జరగిని అత్యాచారాలు హత్యలు చూస్తున్నామన్నారు. వాటికి న్యాయం జరగాలంటే మన రాష్ట్ర విభజన జరిగిన తర్వాత మన రాష్ట్రంలో సరైనటువంటి ఫారున్సీక్ ల్యాబ్‌లు లేవన్నారు. ఏదైనా ఇంపారె ంటు కేసులు ఉన్నాయ్ అంటే అవి హైదరాబాదుకు పంపాలి హైదరాబాదుకు పంపించిన వాటి రిపోరు రావాలంటే కొన్ని నేలలు టైంతీసుకుంటునాన్నారు,. డియన్ఏటెస్టులకు ఇంపార్టెంట క్రైమ్‌లల్లో మొబల్ ఎగ్జామిషన్‌చేయటానాకి మన రాష్ట్రంలో ప్రత్యేక ల్యాబ్‌లు ఏర్పాటుల చేయాలన్నారు.మహిళలపై జరుగుతున్నదాడులుపై హోంశాఖ వారు ఒర యాడ్ రూపంలో చూపించాలని చాలా మంది చిన్న పిల్లలు మహిళలపై జరుగుతున్న దాడులు బయట పెట్టలేక పోతున్నారు. ఫార్ట్‌ఫిలిమ్స్ లేదా డాక్యుమెంటరీ రూపంలో యాడ్ రూపంలో హోంశాఖ వారు తీసుకురావాలని కోరారు.

సార్.. విచారణ చేపట్టండి



మిడుతూరు, నవంబర్19, ప్రభాతవార్త;

మండలకేంద్రమైన మిడుతూరులోని మండల అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం ఎన్ఆర్ఈజీఎస్ కింద చేపట్టిన పనులకు సంబంధించి ఈ యేడాది సామాజిక తనిఖీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని 19 గ్రామ పంచాయతీల్లో జరిగిన పనులకు సంబంధించిన తనిఖీలు చేపట్టారు. గ్రామాల్లో జరిగిన పనుల జాబితాను ఒక అధికారి చదవగా ఆ గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ అందుకు సంబంధించిన వివరణ చెప్పగా దాదాపు 18 గ్రామ పంచాయతీల విచారణ శరవేగంగా జరిగిపోగా చివరగా చెరకుచెర్ల గ్రామానికి సంబంధించిన విచారణపై తీవ్రంగా ఆరోపణలు చేశారు. గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద పనులు సక్రమంగా జరగలేదని సంబంధిత పనుల్లో లోటుపాట్లను ఆధారాలతో సహా మీ దృష్టికి తెస్తున్నామని గ్రామనాఇకి చెందిన మాణిక్యరాజు అధికారులకు చెప్పారు. సంబంధించిన అధికారులు కూడా గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద జరిగిన పనులు సక్రమంగా జరగలేదని గుర్తించార న్నారు. ఇప్పటికైనా అధికారులు గ్రామంలో జరిగిన పనుల అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. దీనికి సంబంధించిన పనుల వివరాలు, రుజువులు తమకు అందజేయాలని అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. అనంతరం అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్ ఇతర సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఅండ్ఈ భాస్కరనాయుడు, పీడీ జనార్దన్, అడిషనల్ డీడీలు బాలాజీనాయక్, అన్వర్‌బేగం, ఎంపీడీఓ దశరథ రామయ్య, ఏపీఓ జయంతి, సంబంధిత అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నాలుగు మండలాల్లో శాదీఖానాలు ఏర్పాటు చేయాలి

-మంత్రాలయం టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి

మంత్రాలయం,నవంబర్ 19,ప్రభాతవార్త:

మంత్రాలయం నియోజకవర్గంలో ఉన్న కౌతాళం, కోసిగి, పెద్దకడబూరు,మంత్రాలయం తదితర నాలుగు మండలాల్లో శాదీఖానాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర మైనార్టీ శాఖా మాత్యులు ఎన్ఎండి ఫరూఖ్‌ను మంత్రాలయం టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి కోరారు.మంగళవారం మంగళగిరి లోని మినిస్టర్ ఛాంబర్‌లో మంత్రిని కలిసి విన్నవించారు. ఆయన మాట్లాడుతూ కబ్జాకు గురయిన వక్ఫ్‌బోర్డ్ భూముల సమస్యలు పరిష్కరించాలని తెలియ జేశారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు స్పష్టం చేశారు. వీరివెంట యువనాయకులు రాకేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

స్వచ్ఛతవైపు అడుగులు వేద్దాం....

– ఎంపీడీఓ వరలక్ష్మి పిలుపు

హాలహర్వి, నవంబర్19, ప్రభాతవార్త; గ్రామల్లో ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించి స్వచ్ఛతవైపు అడుగులు వేయాలని ఎంపీడీఓ వరలక్ష్మి సూచించారు. మరుగుదొడ్ల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండలకేంద్రమైన హాలహర్వి, చింతకుంట, బిలేహాల్, బాపురం తదితర గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల స్వచ్ఛత కోసం ప్రభుత్వం పరిసరాల పరిశుభ్రత పై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఆమె తెలిపారు. గ్రామాల్లో ప్రతిఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. మరుగుదొడ్ల వారోత్సవాలు డిసెంబర్ 10వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సద్దాంహుసేన్, ఉలిగప్ప, మోకా మల్లి, ఉలిగమ్మ, పంచాయతీ కార్యదర్శులు నిరంజన్‌కుమార్, మంజునాథ్, రామాంజనేయులు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రబీ పంటలకు ఇన్సూరెన్స్ చేసుకోవాలి

– మండల వ్యవసాయ అధికారి శివశంకర్

హాలహర్వి, నవంబర్19, ప్రభాతవార్త; రబీ సీజన్‌లో రైతులు సాగుచేసిన పంటలకు ఇన్సూరెన్స్ చేసుకోవాలని ఏఓ శివశంకర్‌అన్నారు. మంగళవారం మండలంలోని విరుపాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. పంట పొలాల్లో ఆయన పర్యటించి రైతులు సాగుచేసిన పంటలను పరిశీలించారు. పంటలకు చీడపీడ తెగుళ్లు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా రైతులు రబీ సీజన్‌లో సాగుచేసిన పంటలను ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ క్రాప్ నమోదు చేసుకున్న పంటలకే ఇన్సూరెన్స్, పంట నష్టపరిహారం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తిస్తాయన్నారు. రబీ ఇన్సూరెన్స్ నమోదు చేసుకోవడానికి ఈ నెల 15వ తేదీ నుంచి ఆన్‌లైన్ ప్రారంభం కానున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు వెంకటలక్ష్మి, ఇంద్రజ, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లను నిర్మించుకుందాం గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

ఆత్మకూరు,నవంబర్19,ప్రభాతవార్త: ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని కరివేన గ్రామంలో మండల అభివృద్ధి అధికారి సుబ్రమణ్యం, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈఈ ఉమాకాంతరెడ్డి, ఏఈ పక్కిరయ్య, ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ముందుగా మరుగుదొడ్లు నిర్మించుకునే లబ్దిదారులకు మంజూరైన పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల అధికారులు మాట్లాడుతూ బయటి ప్రదేశాలలో బహిర్భూమిని నిర్మూలించి ప్రతి ఇంటికి మరుగుదొడ్లను నిర్మించుకోని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులపై అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని అన్నారు. డ్రైనేజి కాల్వలు, మంచినీటి ట్యాంకులు సీసీ రోడ్లు, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా గ్రామీణ ప్రాంతాలలో అర్హులైన లబ్దిదారులకు మంజూరు చేసే విదంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కరివేన గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, స్వచ్ఛభారత్ ఎంసిఓ బందెల నాగన్న, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రైతులు తెగుళ్ల నివారణపై మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు

: శ్రీపతిరావుపేట, ఫిన్నాపురం పొలం పిలుస్తుంది కార్యక్రమం

; మండల వ్యవసాయశాఖ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి

ఆత్మకూరు,నవంబర్19,ప్రభాతవార్త: మినుము సాగులో రైతులు తెగుళ్ల నివారణపై మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు వస్తాయని మండల వ్యవసాయశాఖ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి, ఉద్యానశాఖ అధికారి చందన, డిఆర్‌సి ఏఓ హేమలతలు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిదిలోని శ్రీపతిరావుపేట, ఫిన్నాపురం గ్రామంలో పొలం పిల్తుంది కార్యక్రమంలో భాగంగా మినుము రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయం చేసే రైతులు భూసారా పంటలు కాపాడుకునే విదంగా ముందుండాలని అన్నారు. ముఖ్యంగా రభిసాగులో మినుము పంటలో వచ్చే పొగాకుల అద్దె పురుగు నివారణకు ఇమామేకిన్ బెంజో ఎయిట్ లీటరు నీటికి 0.5గ్రామ్స్ చొప్పున పిచికారి చేయాలన్నారు. విషపు ఎర తయారికి పదికేజిల తవుడు, కేజి బెల్లం, క్లోరో పైరిపాస్ లేక క్వినాల్ పాస్ 500 ఎంఎల్ కలుపుకొని విషపు ఎర తయారు చేసి సాయంత్రం వేళలో మినుము పంటలో చల్లుకోవాలని సూచించారు. పల్లాకు తెగులు నివారణకు పసుపు పచ్చ జిగురు అట్టలు 6 నుంచి 10చొప్పున ఎకరకు పొలంలో ఏర్పాటు చేయడం వలన తెల్లదోమను నివారణ చేయవచ్చన్నారు. తెగులు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు లీటరు నీటికి ఐదు గ్రాముల వేపనూనె, థయోమితాగ్జామ్ 0.2గ్రామ లీటరు నేటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. రైతు సమస్యలు ఏవైన ఉంటే వ్యవసాయశాఖ అధికారుల దృష్టికి తీసుకోని రావాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రైతు భరోసా కేంద్రాలు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాల రైతులు, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రుద్రవరములో పంట కోత ప్రయోగాలు

నంద్యాల, నవంబరు 19,ప్రభాతవార్తప్రతినిధి

జిల్లాలోని రుద్రవరము మండలంలోని పెద్దకంబలూరు గ్రామంలో ప్రణాళిక అదాకారి వేణుగోపాల్ నేతృత్వములో వరి పంట కోత ప్రయోగాలు చేపట్టారు. మంగలవారము గ్రామంలోని మొలకరామబాలిరెడ్డి పొలంల సర్వేనెంబరు 1నుందు పర్యటించి క్షేత్రస్థాయిలో వరుఇ పంటకోత ప్రయోగాలను పర్యవేఓణ చేశారుజ. వీరివెంట మండల సహాయ గణాంకాదికారి పంటలబీమా ఏజేంటు విఆర్‌ఓ మరియు రైతులు పాల్గొన్నారు వరి పంట దిగుబడి 5ఇంటు5 మీటర్ల ప్లాటులో కెజి 17.760 గ్రాములు వచ్చినట్లు వేణుగోపాల (సిపిఓ) తెలిపారు.

ముందస్తు పరీక్షలతో క్యాన్సర్ నుంచి రక్షణ పొందవచ్చు

కర్నూలు హాస్పిటల్, నవంబర్ 19, ప్రభాతవార్త:

ముందస్తు పరీక్షలతో క్యాన్సర్ నుంచి రక్షణ పొందవచ్చని డెమో శ్రీనివాసులు పేర్కొన్నారు. గార్గేయపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని పసుపుల గ్రామంలో జరుగుతున్న ఎన్‌సిడి 3.0 సర్వే అసంక్రమణ వ్యాధుల నిర్ధారణ పరీక్షల స్క్రీనింగ్ కార్యక్రమంలో డెమో శ్రీనివాసులు క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తూఅతిగా బరువు తగ్గడం, జ్వరం, అలసట, శరీరంలో మార్పులు, అసాధారణ రక్తస్రావం, మలమూత్ర విసర్జనలో మార్పులు, పుండ్లు, ఋతుక్రమంలో మార్పులు, రొమ్ములో గడ్డలు, జీర్ణ సంబంధమయిన సమస్యలు మింగటలో ఇబ్బంది, బొంగురు గొంతు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యసిబ్బందికి తెలపాలన్నారు. ధుమపానం, మద్యపానం పాన్ గుట్కా వంటివి నమలడం ఊబకాయము మానసిక ఒత్తిడి, ఆలస్యంగా పెళ్లి చేసుకోవడం, 35 సంవత్సరాలు దాటాక గర్భధారణ, బిడ్డకు తల్లిపాలు పట్టకపోవడం లాంటి కారణాల వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటి డెమో చంద్రశేఖర్‌రెడ్డి, ఆరోగ్యకార్యకర్తలు ఎలిజబెత్ రాణి, కళావతి, ఆశా కార్యకర్తలు లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

మాతా శిశు మరణాలను తగ్గించాలి

కోడుమూరు,నవంబర్ 19, ప్రభాతవార్త : మాతా శిశు మరణాలను తగ్గించాలని జిల్లా ప్రొగ్రామ్ మేనేజ్‌మెంట్ అధికారి డాక్టర్ ఉమా అన్నారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో మాతా శిశు సంసరక్షణ పనితీరుపై వైద్యాదికారి డాక్టర్ మదన్ శేఖర్ ఆద్వర్యంలో ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డాక్టర్ ఉమా మాట్లాడారు. హెల్త్ వెల్నస్ సెంటర్లలో గర్భవతులను,బాలింతలను,పిల్లల జాబితాలను నమోదు చేయాలన్నారు. వారందరికీ సకాలంలో ఆరోగ్య సేవలు అందిస్తేనే ఆరోగ్యంగా ఉంటారన్నారు. అలాగే బడి బయట ఉన్న కిశోర బాల బాలికల మరియు పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు రక్త పరీక్షలను సకాలంలో చేసి అనీమియాను గుర్తించి వారికి తగు చికిత్స చేస్తే మాతా శిశు మరణాలను తగ్గించవచ్చన్నారు. అసంక్రమిత వ్యాధుల సర్వే,క్యాన్సర్ సర్వే,పాఠశాల విద్యార్థుల స్క్రీనింగ్ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఎంపిడివో రాముడు,జిల్లా ప్రొగ్రాం అధికారి విజయరాజు,ఆరోగ్య విస్తరణాధికారి నర్సప్ప,హెల్త్ సూపర్‌వైజర్లు కె.కమాల్ సాహెబ్,ఉమాబాయి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు,ఆరోగ్య కార్యకర్తలు,ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రదాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

కోవెలకుంట్ల, నవంబరు 19,ప్రభాతవార్త

బారత మాజీ ప్రదాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు సంజామల గ్రందాలయంలో ఘనంగా నిర్వహించారు. 57వ గ్రందాలయ వారోత్సవాల్లో బాగంగా సంజామల కోవెలకుంట్ల గ్రందాయాల్లో స్వర్గీం బారత ప్రదాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు.అనంతరము చిన్నారులకు మ్యూజికల చేరుపోటీలను నిర్వహించారు.

శనగ పంట తెగులు నివారించుకోండి

కోవెలకుంట్ల, నవంబరు 19,ప్రభాతవార్త

రబీలో సాగు చేసిన శనగ పంటలో ప్రస్తుతము వేరుకుళ్లు తెగులు అశించిందని దానిని నివారించుకోవాలని ఎఓనిర ంజన్ చెప్పారు. మంగళవారము పొలం పిలుస్తుంది కార్యక్రమంలో బాగంగా గుల్లదుర్తి పొట్టిపాడు గ్రామాల్లోపొలం బడి కార్యక్రమం నిర్వహించారు.అందులో బాగంగారైతులతెఓ ఎఓ మాట్లాడుతూ పొలంలో శనగ వరి పంట పొలాలను పరిశీలించడము జరిగిందని శనగ పంట పంటలో ప్రస్తుతము మొదలుకుల్లు తెగులు ఎండు తెగుల అశించి మొక్కలు పశువు పచ్చగా మారి చనపోతున్నాయని చెప్పారు. ఈ తెగులుశీలింద్ర కారకం భూమిలో ఉండి పంటకు నష్టము చేయును.అశించిన పంటను కాపాడుకోవడము సాద్యం కాదు నివారణ ర్యగా సాఫ్ పౌండరుగానా హెక్సా కొనజోల్‌వంటి మందలును పురుగుమందులతో కలిపి పిచాకారి చేసుకోవలెను లేదా ట్రైకోడెర్మావిరిగిలో పంట లేనప్పుడు పశువలు ఎరువులతో పాటు భూమిలో కలిపి ఈ శిలీంద్రం నివారించుకోవలెను రబీపంట నమోదు రెండురోజుల్లో రైతు సేవా కేంద్రముపరిదిలో ప్రారంభమగును కావున రైతులందరు వేసిన అన్ని పంటలను పంట నమోదు చేసుకోవాలని కోరారు.

మెరుగైన వైద్యసేవలతో గుర్తింపు

– మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

– దియా హాస్పటల్ మెగా మెడికల్ హెల్త్ కా ్యంప్‌ను ప్రారంభించిన బీసీ రాజారెడ్డి

బనగానపల్లెరూరల్, నవంబర్19, ప్రభాతవార్త: ప్రజలకు మెరుగైన వైద ్యసేవలు అందించడం ద్వారా మంచి గుర్తింపు లభిస్తుందని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర ్పంచ్ బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు పట్టణంలోని దియా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా మెడికల్ హెల్త్ కా ్యంప్‌ను మంగళవారం బీసీ రాజారెడ్డి రిబ్బన్ కటాచేసి ప్రారంభించారు. దియా హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రాఘవేంద్ర, డాక్టర్ ప్రశాంతి ఆధ్వర ్యంలో రోగులకు హెల్త్ కా ్యంప్‌లో పలు వైద ్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ గతంలో మెరుగైన వైద్యసేవల కోసం నంద్యాల, కర్నూలు, హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సి వచ్చేదన్నారు. ప్రస్తుతం బనగానపల్లె పట్టణంలో కార్పొరేట్ స్థాయిలో ప్రైవేట్ ఆసుపత్రులను ఏర్పాటు చేస్తుండడం శుభపరిణామన్నారు. దియా హాస్పిటల్ నందు ఎంతో అనుభవం కలిగిన డాక్టర్లతోపాటు అధునాతన పరికరాలు ఉన్నాయని ఇక్కడ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మెగా మెడికల్ హెల్త్ కా ్యంప్ ఏర్పాటుచేసిన డాక్టర్ రాఘవేంద్ర, డాక్టర్ ప్రశాంతి దంపతులను బీసీ రాజారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ ఏసురత్నం, పట్టణ ప్రముఖులు దొనపాటి యాగంటిరెడ్డి, గాలి మద్దిలేటిరెడ్డి, నాగిరెడ్డి, బాలతిమ్మారెడ్డి, టింబర్ డిపో పుల్లారెడ్డి, ఎన్.సి.వి.సుబ్బారెడ్డి, వెంకటరెడ్డి, తోట శివశంకర్, బీరువాల పుల్లారెడ్డి, నుసి విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలకల్ గ్రామాన్ని సందర్శించిన డీఎల్‌పీవో

సిబెళగల్, నవంబర్19, ప్రభాతవార్త: సిబెళగల్ మండల పరిధిలోని పోలకల్ గ్రామాన్ని డీఎల్‌పీవో లక్ష్మి మంగళవారం సందర్శించారు. గ్రామానికి చెందిన జగన్ అనే వ్యక్తి గ్రామంలో పారిశుద్ధ్య పనులు సరిగా చేపట్టడంలేదని, అక్రమ పైప్‌లైన్ కనెక్షన్లు, మురుగు కాలువల్లో షీల్ట్ సరిగా తీయడంలేదని జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ మేరకు డీఎల్‌పీవో లక్ష్మి గ్రామంలో పర్యటించి పారిశుద్ధ్య పనులు, మురుగు కాలువల పరిశీలన, పైప్‌లైన్‌ల పరిశీలన తదితర వాటిని పరిశీలించారు. అనంతరం డీఎల్‌పీవో లక్ష్మి గ్రామ పంచాయతీ కార్యదర్శి సునిల్‌రాణి గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, మురుగు కాలువల్లో షీల్డ్‌ను ఎప్పటికప్పుడు తొలగించాలని, అక్రమ పైప్‌లైన్ కనెక్షన్‌దారుల పై చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రజల రోగాల బారిన పడకుండా గ్రామంలో ఎప్పుటికప్పుడు పారిశుద్ధ ్య పనులు చేపట్టాలని, తాగునీటిని క్లోరినేషన్ చేయించాలని గ్రామ పంచాయతీ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునిల్‌రాణి, గ్రామ సర్పంచ్ మాదక్క, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం

సిబెళగల్, నవంబర్19, ప్రభాతవార్త: సిబెళగల్ మండల కేంద్రంలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం మంగళవారం నిర్వహించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎంపిడివో రాణెమ్మ ఆధ్వర్యంలో జెడ్పీ హైస్కూల్ విద్యార్థులతో కలిసి మండల పరిషత్ కార్యాలయ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో రాణెమ్మ మాట్లాడుతూ బహిర్భూమికి ఆరుబయట కాకుండా ప్రతిఒక్కరు వ ్యక్తిగత మరుగుదొడ్లను ఉపయోగించాలని ఆమె సూచించారు. అలాగే ప్రతిఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె అన్నారు. తద్వారా ప్రజలు రోగాలన బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండవచ్చని ఆమె పేర్కొన్నారు. ప్రతిఒక్కరు ఆరోగ్యకరమైన అలవాట్లను కలిగి ఉండాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలనుకునేవారు ఎంపిడివో కారా ్యలయంలో సంప్రదించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ ఈశ్వరయ్య, ఏవో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మికాంత్, ఐహెచ్‌హెచ్‌ఎల్ కో ఆర్డినేటర్ ఎల్లప్ప, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

హోళగుంద, నవంబర్19, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ ్యమని తెలుగుదేశం పార్టీ నాయకులు హెచ్.రాజుపంపాన గౌడ్, అబ్దుల్ సుభాన్, అబ్దుల్ రహిమాన్, యువనాయకుడు మొయిన్, మురళీలు అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన హోళగుందలోని స్థానిక ఈబీసీ కాలనీలో తెలుగుదేశం పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ్ ఆదేశాల మేరకు నూతన సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామంలోని ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని రాష్ట్రంలోని గ్రామాలు అభివృద్ధిలో వెనుకబడిపోయారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిపూ ్యటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గ్రామాలన్ని అభివృద్ధి బాటలో నడుస్తున్నాయన్నారు. రాష్ట్రంలోనే అత ్యంత వెనుకబడిన నియోజకవర్గం ఆలూరు నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని వారన్నారు. ఈ కార్యక్రమంలో తేదేపా యువనాయకులు ముజీబ్, అల్తాఫ్, షాలిమొయిన్, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ఎమ్మిగనూరు,నవంబరు 19,ప్రభాతవార్త

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని గ్రంథాలయ ఇంచార్జ్ హరికృష్ణ అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం 6వరోజు ఎమ్మిగనూరు గ్రంథాలయంలో దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ సాధికారత గురించి విద్యార్థినీలకు వివరించినట్లు తెలిపారు. నేటి సమాజంలో ప్రతిఒక్క రంగంలో మహిళలు పురుషుల కంటే అత్యున్నస్థాయిలో ఉన్నారన్నారు. మహిళ అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. విద్యార్థినీలు బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచాని సోమప్ప బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విజయలలిత శారద,వెంకటేశ్వరమ్మ,విద్యార్థినీలు పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదును సద్వినియోగం చేసుకోవాలి

ఆదోని,నవంబరు 19,ప్రభాతవార్త

ప్రతిఒక్కరు టిడిపి సభ్యత్వ నమోదును సద్వినియోగం చేసుకుని సభ్యత్వం తీసుకోవాలని తెదేపా నాయకులు బార్‌పేట్ అల్తాఫ్,భాస్కర్,రాఘవరెడ్డి,సయ్యద్,ఆషావలి,షేక్ అహమ్మద్‌లు అన్నారు. మంగళవారం టిడిపి మాజీ ఇంచార్జ్,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ ఆదేశాల మేరకు పట్టణంలోని 9వ వార్డు బార్‌పేట నందు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం చేయడం వల్ల ఉపయోగాలు వివరించి మరియు వార్డుకు సంబంధించిన సమస్యలు తెలుసుకుని పరిష్కరించే దిశగా చర్చించడం జరిగిందన్నారు.

167కే జాతీయ రహదారి నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలి

కొత్తపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త: 167కే జాతీయ రహదారి నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని తహశీల్దార్ ఉమారాణి కోరారు. ఆమె మంగళవారం శివపురం పొలిమేరలో జాతీయ రహదారి నిర్మాణం కోసం గుర్తించిన హద్దులను పరిశీలించారు. ఏ గ్రామంలో ఎటువైపు వెళ్తున్న వివరాలు విఆర్వోలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ పెద్దన్న, విఆర్వో బాబుమియ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి

ఆదోని,నవంబరు 19,ప్రభాతవార్త

సంతెకూడ్లూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న శ్రీనివాసులు అనే ఉపాధ్యాయుడు మద్యం సేవించి విద్యార్థులపై దాడి చేస్తున్నాడని ఆ ఉపాధ్యాయుడిని వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారి(డిఈఓ) శామ్యూల్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు శశిధర్,నాగరాజు,గణేష్,రవితేజ,దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఝాన్సీలక్ష్మీబాయి పోరాట స్ఫూర్తి మహిళా లోకానికి ఆదర్శం

ఆళ్లగడ్డ, నవంబర్ 19, ప్రభాతవార్త: మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటిష్ వారిని ఎదిరించి విరోచితంగా పోరాడిన వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి మహిళా లోకానికి ఆదర్శమని పట్టణ ఎస్ఐ నగినా అప్పుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గ అధ్యక్షుడు టి అమీర్ బాషా అన్నారు. మంగళవారం ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా ఆళ్లగడ్డ మున్సిపాలిటి పరిధిలోని పడకండ్ల ప్రభుత్వ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో వైస్ ప్రిన్సిపాల్ శారా విజయ కుమారి ఆద్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ఐ నగినా, ఏపీ అన్‌ఎయిడెడ్ ప్రైవేట్‌స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అప్పుస్మా అధ్యక్షులు టి అమీర్ బాషా హాజరయి మాట్లాడుతూ తొలి భారత మహాసంగ్రామంలో వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి బ్రిటిష్ వారిపై వీరోచితంగా పోరాడి వారిని గడ గడలాడించారన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలర్పించి స్వాతంత్ర్యకాంక్షను రగిలించి స్త్రీ శక్తికి నిలువేత్తురూపమన్నారు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు

– గ్రంథాలయ అధికారిణి సుజత

– నేటితో ముగియనున్న గ్రంథాలయ వారోత్సవాలు

ఆదోనిలీగల్, నవంబర్19, ప్రభాతవార్త; గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని, ప్రతిఒక్కరూ గ్రంథాలయాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారిణి సుజాత పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మాజీ ప్రధాని చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం విద్యార్థులచే గ్రంథాలయ వారోత్సవాల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఎదిగి ప్రపంచంలోని మహోన్నతమైన స్త్రీమూర్తిగా ఎదిగారన్నారు. నంతరం స్వాతంత్ర్య సమరయోధులు వీరనారి ఝాన్సీ లక్ష్మిభాయి, దుర్గాభాయ్‌దేశ్‌ముక్, సావిత్రిభాయి, అనిబిసెంట్, సరోజినీనాయుడు, విజయలక్ష్మి పండిట్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహిళలు, నెహ్రూ స్కూల్ విద్యార్థినీలు, గ్రంథాలయ పాఠకులు, సిబ్బంది ఎం.దేవేంద్ర, రికార్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

శ్రీశాంతినికేతన్ పాఠశాల విద్యార్థులకు పతకాలు

–విజేతలను అభినందించిన డా.జి రవికృష్ణ

నంద్యాల, నవంబర్ 19, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ సోర్ట్స్ కరాటే సంఘం అధ్వర్యంలో విజయవాడ చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్‌స్టేడియంలో గత ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్తాయి కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో నంద్యాల పట్టణానికి చెందిన శ్రీశాంతినికేతన్ పాఠశాల విద్యార్థులు పతకాలు సాధించారు. మంగళవారం రాష్ట్రస్థాయి విజేతలుగా నిలిచిన క్రీడాకారులను శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్లు బాలకృష్ణ, నవీన్‌లను క్రీడాసంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షులు రాష్ట్ర ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డా.రవికృష్ణ అభినందించారు. శాంతినికేతన్ పాఠశాలకు చెందిన హరిప్రియ, వేణుకుమార్ విద్యార్థులు వెండి పతకాలు సాధించారు. నంద్యాల జిల్లాకు చెందిన క్రీడాకారులు పతకాలు సాధించడం అభినందనీయమని డా.రవికృష్ణ ప్రశంసించారు.

గ్రంథాలయంలో ఘనంగా మహిళ దినోత్సవం

– ఘనంగా భారత ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

– దేశాన్ని నడిపించే చరిష్మా గల నాయకురాలు ఇందిరాగాంధీ

వెల్దుర్తి,నవంబర్19,ప్రభాతవార్త

దేశాన్ని నడిపించే చరిష్మా గల నాయకురాలు ఇందిరాగాంధీ అని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తిరివీధి సాయిప్రసాద్ అన్నారు.స్థానిక శాఖా గ్రంథాలయంలో సాయిప్రసాద్ ఆధ్వర్యంలో గ్రంథాలయాధికారిణి కవితబాయి అధ్యక్షతన 57వ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు.ఈ వారోత్సవాల్లో భాగంగా భారత ప్రధాని దివంగత ఇందిరా

అక్రమ మద్యం స్వాధీనం: ఇద్దరు అరెస్ట్..

: మద్యం లైసెన్సు ఫీజులను చెల్లించాలి : ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి..

కోసిగి, నవంబరు 19, ప్రభాతవార్త

కోసిగి మండల పరిధిలోని కడదొడ్డి గ్రామ సమీపంలో అక్రమంగా తరలిస్తున కర్ణాటక మద్యంను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి తెలిపారు..మంగళవారం ఆదోని బోయగేరికి చెందిన హనుమేష్, అతని భార్య పద్మావతిలు నది అవతల వైపు నుండి అక్రమంగా మద్యంను రెండు సంచులలో తీసుకుని వస్తుండగా వారిపై దాడి చేసి పట్టుకున్నట్లు ఎక్సైజ్ సిఐ తెలిపారు..కాగా ఎవరికి తెలియకుండా ఏదో పని మీద వెళ్తున్నట్లుగా నటిస్తూనే ఇంటి వద్దకు వచ్చి మద్యం బాటిళ్లను అందించే విధంగా ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు..ఇందుకు సంబందించి వారి నుండి 198 కర్ణాటక టెట్రా ఒరిజినల్ ఛాయిస్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.. ఎక్కడైన ఎవరి వద్దనైన ఇలా కర్ణాటక మద్యం విక్రయిస్తున్నట్లు తెలిపినట్లయితే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని సిఐ భార్గవరెడ్డి తెలిపారు..

మద్యం దుకాణాలకు లైసెన్సు ఫీజు చెల్లించాలి: ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి.. ఇటీవల ప్రభుత్వం నుండి అనుమతి పొందిన మద్యం దుకాణాల యజమానులు లైసెన్సు ఫీజులను చెల్లించాలని ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి తెలిపారు.. ఈ నెల 20 నాటికి మొదటి వాయిదా ముగిస్తున్నందు వల్ల వెంటనే రెండో వాయిదాను చెల్లించాలన్నారు.. ఒకవేళ రెండో వాయిదానుఈ నెల 20వ తేది నుంచి పది రోజుల తరువాత చెల్లించినట్లయితే

వాయిదా చెల్లింపుకు 10 శాతం అధికంగా చెల్లించాల్సి ఉంటుందన్నారు..అంతేకాక వాయిదా నుండి తేది నుండి 20 రోజులకు 20 శాతం, ముప్పై రోజులకు 30 శాతం లైసెన్సు ఫీజుతో పాటు అధిక రుసుంనుచెల్లించాల్సి ఉంటుందని తెలిపారు..కోసిగి ఎక్సైజ్ సర్కిలకు సంబందించి కోసిగిలో రెండు, పెద్దకడబూరులో రెండు మొత్తం నాలుగు దుకాణాలకు ఈలైసెన్సు రుసుంలను చెల్లించాలని ప్రస్తుతం వాయిదా ఫీజురూ.10,83,334 లుగా ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. దీనిని మద్యందుకాణం యజమానులు గమనించి వాయి దాను సకాలంలో చెల్లించాలని సూచించారు..

నేడు జరిగే రాస్తారోకోను జయప్రదం చేయాలి

ఆలూరు,నవంబరు 19,ప్రభాతవార్త

వేదావతి రిజర్వాయర్ సాధన కోసం నేడు(బుధవారం) జరిగే రాస్తారోకోను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె ప్రభాకర్‌రెడ్డి,జిల్లా నాయకులు హనుమంతులు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలో వేదావతి రిజర్వాయర్ కోసం తవ్విన కెనాల్‌ను సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేదావతి రిజర్వాయర్ పనులు ప్రారంభించి మద్యలోనే నిలిపివేయడం చూస్తుంటే పాలకులు ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంత పాటు పడుతున్నారో ఇట్టే తెలుస్తుందన్నారు. ఇంతవరకు రైతుల నుండి తీసుకున్న భూములకు ఒక పైసా కూడా చెల్లించకుండ పనులు ప్రారంభించారని, భూసేకరణ చట్టం అనుసరించి భూములు కోల్పోయే ప్రతి రైతుకు నష్ట పరిహారం చెల్లించిన తర్వాతే పనులు ప్రారంభించాలన్నారు. కానీ ఒక్క పైసా కూడా చెల్లించకుండ గతంలో వైసిపి ప్రభుత్వం దుర్మార్గంగా ఒంటెద్దు పోకడతో ప్రవర్తించిందన్నారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మొద్దునిద్ర పోకుండ నిద్రలేచి రైతులను ఆదుకోవాలన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకి రూ.20లక్షల నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. వెంటనే వేదావతి ప్రాజెక్టు నిర్మాణానికి ప్రస్తుతం ఈ బడ్జెట్‌లో రూ.500ల కోట్లను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం కోసం,వేదావతి రిజర్వాయర్‌కు ఈ బడ్జెట్‌లోనే నిధులు కేటాయించాలన్నారు. వేదావతి సాధన ఐక్యవేదిక ఆద్వర్యంలో జరుగు రాస్తారోకోలో రాజకీయ పార్టీలు,ప్రజాసంఘాలు,ప్రజలు, రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి షాకీర్, ఈరన్న,కృష్ణ,మైన,విఠల్,పరమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరి

పాములపాడు, నవంబర్ 19, ప్రభాతవార్తః ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరిగా అని ఎంపీడిఓ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా స్వచ్ఛభారత్ మండల కో-ఆర్డినేటర్ చెంచయ్య ఆధ్వర్యంలో పాములపాడు హైస్కూల్ విద్యార్థులచే రాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీడిఓ చంద్రశేఖర్ లబ్దిదారులకు వ్యక్తిగత మరుగుదొడ్ల మంజూరు పత్రాలను కార్యాలయంలో అందజేశారు. మరగుదొడ్ల వాడకంపై ప్రజలు అవగాహన కల్పించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈ, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రామసుబ్బయ్య, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌కు ఘన సన్మానం

కర్నూలు హాస్పిటల్, నవంబర్ 19, ప్రభాతవార్తః రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించబడ్డ నంద్యాల నాగేంద్రను మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శి యస్‌కే బషీర్ అహమ్మద్, రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు కాసాని మహేష్ గౌడ్, పార్లమెంటు లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి ఎల్‌వి ప్రసాద్, తెలుగుయువత పార్లమెంటు ఉపాధ్యక్షులు పేరపోగు రాజు, భాస్కర్, నాగార్జున తదితరులు కలిసి నంద్యాల నాగేంద్రను ఘనంగా సన్మానించారు.

వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి

వెలుగోడు, నవంబర్ 19, ప్రభాతవార్తః జనవరి 11న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరుగు వడ్డే ఓబన్న 227 జయంతి ఉత్సవాలను, వడ్డెర సింహాగర్జనను విజయవంతం చేయాలని వడ్డెర సోదరుల జాతీయ బీసీల కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీవరాయుడు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డెర్ల గర్జన రాష్ట్రస్థాయి మహాసభకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, మంత్రులు ఎన్‌ఎండి ఫరూక్, బిసి జనార్ధన్‌రెడ్డి, పయ్యావుల కేశవ్‌తో పాటు నలుగురు పార్లమెంటు సభ్యులు, 8 మంది ఎమ్మెల్యేలు హాజరవుతున్నారన్నారు. వడ్డెర సోదరులు తమ సంక్షేమం, అభివృద్ధి చెందాలంటే తప్పక హాజరయి రాష్ట్రస్థాయి మహాసభలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కాజన్న గౌడ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఝాన్సీ లక్ష్మీబాయిని ఆదర్శంగా తీసుకోవాలి

కర్నూలు విద్య, నవంబర్ 19, ప్రభాతవార్తః

ఒకన సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వీర నారి ఝాన్సీ లక్ష్మీబాయిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని మాజీ ప్రిన్సిపాల్ పార్వతి పేర్కొన్నారు. విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి దుర్గా వాహిని ఆధ్వర్యంలో ఝాన్సీ లక్ష్మీబాయి జయింతి సందర్భంగా బైక్‌ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని మాజీ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మీబాయిని చిన్నవయసులోనే పిలువడం, ఒక బాలునికి తల్లి కావడం, భర్తని కోల్పోవడం, రాజ పాలనపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఏర్పడడం బ్రిటిష్ పాలనను వ్యతిరేకిస్తు రాజ్యాంన్ని సంరక్షించుకుంటూ తన యుద్ధ నైపుణ్యాలు, శక్తి పుంజుకొని, ఒక సామాన్య కుటుంబం నుంచి జన్మించిన వీర నారి ఝాన్సీ లక్ష్మీబాయిని ప్రతిఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని మహిళా శక్తిగా మారాలన్నారు. జిల్లా మాతృశక్తి కన్వీనర్ జంపాల రాధిక మాట్లాడుతూ జనవరి 5, 2025 నాడు జరగబోయే హైదవ శంఖారావం గుర్తుచేస్తు దానికి మద్దతుగా క్యూఆర్ కోడ్ స్కాన్ చేయమని హైందవ శంఖారావం అవసరమని, దేవాలయాలు సంరక్షించుకోవడం మన బాధ్యత అని గుర్తుచేశారు. కార్యక్రమంలో సంజోసెఫ్ కళాశాల విద్యార్థులు బైక్ ర్యాలీలో పాల్గొంటూ శక్తి ప్రదర్శన చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా దుర్గాభవాని కన్వీనర్ ఈపూరి లక్ష్మీ, నీలి సింధూర శ్రీవాణి, నీలి నరసింహా, భానుప్రకాష్, జిల్లా కార్యదర్శి ఈపూరి నాగరాజు, జి గిరిబాబు, సాయిరాం, సాయినాథ్, రామిరాజు, గుజరాతి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

దళారులతో మెరప విత్తనాలను విక్రయిస్తే డీలర్ల లైసన్సు రద్దు చేస్తాం

కోడుమూరు,నవంబర్ 19, ప్రభాతవార్త ః దళారులతో మెరప,పత్తి,కూరగాయల విత్తనాలను విక్రయిస్తే సీడ్స్ డీలర్ల లైసన్సులను రద్దు చేస్తామని కోడుమూరు మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ హెచ్చరించారు. రైతుల అవసరాలను ఆసరాగ చేసుకొని గ్రామాలల్లో దళారులను నియమించుకొని విత్తనాలను బ్లాక్ చేసి వాటిని అధిక ధరలకు విక్రయించాలని చూస్తే సహించేది లేదని, వీటిపై వ్యవసాయ శాఖ ప్రత్యేక నిఘాతో పాటు పర్యవేక్షణ నిర్వహిస్తోందన్నారు. గత రెండున్నర ఏళ్లలో కోడుమూరు మండలంలో ఉన్న పెస్టిసైడ్స్ మరియు సీడ్స్ డీలర్లు దగ్గర ప్రభుత్వం నుంచి అనుమతి లేని విత్తనాలు,క్రీమి సంహారక మందుల వినియోగాలపై తాము ఆకస్మికంగా తనిఖీ చేయడంతో వారి దగ్గర 3 కోట్ల రూపాయల విలువ చేసే సీడ్స్,పురుగుల మందుల అమ్మకాలను నిలుపుదల చేశామన్నారు. వీటిలో కోడుమూరు పట్టణంలోని శ్రీరాఘవేంద్ర ట్రేడర్స్‌కు సంబంధించిన గోడౌన్‌లో అనుమతి లేని 81 లక్షల విత్తనాల అమ్మకాలను నిలుపుదలను నిలువరించామన్నారు. అలాగే ఇదే షాపుకు సంబంధించిన పురుగుల మందులు అనుమతి లేకుండా విక్రయిస్తున్న 33 లక్షల రూపాయల సరుకులకు అమ్మకాల నిలుపుదల చేశామని,అదే విధంగా రామలింగేశ్వర సీడ్స్ దుకాణంలో 46 లక్షలు,కిసాన్ మాల్‌ల్లో 18 లక్షలు,కోరమాండల్ ఇంటర్నేషల్ లిమిటెడ్ డీలర్ దుఖాణంలో 22 లక్షలు,శ్రీ గణేష్ అగ్రో ఎంటర్ ప్రైజెస్ దుకాణంలో 39 లక్షల రూపాయల విలువ చేసే పురుగుల మందుల అమ్మకాలను నిలుపుదల చేశామన్నారు. వీటి తిరిగి అమ్మకాలను 21 రోజుల వ్యవధిలో అనుమతి తీసుకున్న తరువాత అమ్మకాలను జరిపించామన్నారు. అదే విధంగా ఫర్టిలైజర్స్ డీలర్లు అయిన గణేష్ అగ్రో ఎంటర్ ప్రైజెస్ దుకాణంలో 8లక్షల రూపాయల విలువ చేసే ఫర్టిలైజర్స్ సరైన అనుమతుల్లేక పోవడంతో అమ్మకాలను నిలుపుదల చేశామన్నారు. అంతే గాక కోరమాండల్ లిమిటెడ్ కంపెనిల్లో 3.5 లక్షలు,కిసాన్ మాల్‌లో 2.6 లక్షల విలువ చేసే వాటికి అమ్మకాలను నిలుపుదల చేశామని వీటికి తిరిగి అనుమతులు తెచ్చుకున్న తరువాత అమ్మకాలను జరిపించామన్నారు. అందుకే త్వరలో ప్రారంభించే రబీ సీజన్‌లో విత్తనాలను,పురుగుల మందులు,ఫర్టిలైజర్స్‌లోని డిమాండ్ ఉన్న వాటికి కృతిమ కొరతను సృష్టించి రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే వారి లైసన్స్‌ను రద్దు చేస్తామని హెచ్చరించారు.

కడదొడ్డిలో అనుమానస్పదంగా వ్యక్తి మృతి..

:-ఫోక్సో చట్టంలోని బాలిక బంధువులు కొట్టిన దెబ్బలకే మృతి చెందినట్లు ఆరోపణలు..

:-అనారోగ్యంతో మృతి చెందాడంటున్న పోలీసులు..

కోసిగి, నవంబరు 19, ప్రభాతవార్త :

కోసిగి మండల పరిధిలోని కడదొడ్డి గ్రామానికి చెందిన మజ్జిగ కిష్టప్ప(70)అనే వృద్ధుడు అనుమానస్పదంగా మృతి చెందాడు..ఇటీవల గ్రామంలోజరిగిన ఫోక్సో చట్టం కింద నిందితులైన వారులో ఒకరైన సూరి అనే వ్యక్తి తండ్రి ఈ మజ్జిగ కిష్టప్ప..అయితే ఈ ఫోక్సో చట్టంలోని బాలికబంధువులు కొట్టిన దెబ్బలకే తమ తండ్రి మృతి చెందాడని మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తుండగా పోలీసు మాత్రం అనారోగ్యంతోనేమృతి చెందినట్లు తెలుపుతున్నారు.. వివరాలను పరిశీలిస్తే కడదొడ్డి గ్రామానికి చెందిన ఓ బాలికను బలత్కారం చేయబోయాడని గ్రామ సర్పంచ్‌తోపాటు మరో ఇద్దరు సూరి, వినోద్ అనే వ్యక్తులపై ఫోక్సో చట్టం కేసు నమోదు అయింది..ఇందుకు సంబందించి ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కుతరలించారు.. కాగా ఈ నిందితుల్లో ఒకరైన సూరి తండ్రి మజ్జిగ కిష్టప్పపై గత రెండు రోజుల క్రితం బాలిక బంధువులు చేయి చేసుకున్నట్లుతెలుపుతున్నారు..దీంతో కోలుకోలేక ఆసుపత్రిలో మృతి చెందాడని ఆరోపిస్తున్నారు..అయితే మృతి చెందిన కిష్టప్పకు మాత్రం గత కొంత కాలంగాఅనారోగ్యంతో బాధ పడుతున్నాడని, ఇందులో భాగంగానే మృతి చెందాడని, ఒంటిపైన ఎలాంటా గాయాలు లేవని పోలీసులు తెలుపుతున్నారు..విషయం తెలుసుకున్న ఎస్ఐ చంద్రమోహన్ కడదొడ్డి గ్రామానికి చేరుకుని అక్కడి పరిస్థితిని సమీక్షించి మృతి చెందిన కిష్టప్ప మృతిదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు..ఈ మేరకు పోస్టుమార్టం నివేధిక వస్తేనే గానీ ఎలాంటి సమాచారం చెప్పడంసాధ్యం కాదని తెలుపుతున్నారు.. ఏది ఏమైనా ఈ సంఘటన అనుమానస్పదంగానే కనిపిస్తోందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు..

కోడుమూరు జూనియర్ కళాశాలల్లో జాబ్ మేళా

కోడుమూరు,నవంబర్ 19, ప్రభాతవార్త ః

కోడుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మంగళవారం ప్రిన్సిపాల్ పద్మావతి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతి,యువకులకు జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు ప్లేస్‌మెంట్ అధికారి సాయితేజ,కోడుమూరు సిల్క్‌డెవలప్‌మెంట్ కోఆర్డినేటర్ సి.బి హరిబాబు,ఎపిఎస్ఎస్‌డిసి సిబ్బంది హాజరయ్యారు. ఈ కంపెనీలకు చెందిన నవ భారత్ ఫర్టిలైజర్ నుంచి అయ్యస్వామి,టాటా ఎఐజి జనరల్ ఇన్సూరెన్స్ సహాజాన్,బిఎంఎస్ సెక్యూరిటీ వెంకటేశ్వర్లు ఇంటర్వీలు ఇచ్చారు. ఈ జాబ్ మేళాకు ఆయా ప్రాంతాల నుంచి 50 మంది నిరుద్యోగులు పాల్గొనగా అందులో 24 మంది వివిధ కంపెనీలకు సంబంధించిన ఉద్యోగాలకు సెలక్టు కావడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి వెల్లడించారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

బనగానపల్లె, నవంబర్19, ప్రభాతవార్త: పట్టణంలోని బనగానపల్లె శాఖ గ్రంథాలయం నందు 57వ జాయతీ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయాధికారి జలాల్ బషీర్ అహమ్మద్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో స్వరూప, ఐసీడీఎస్ సీడీపీవో ఉమామహేశ్వరమ్మ, ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సుజాత, అడ్వకేట్ మైథిలి, వెలుగు ప్రాజెక్టు ఏపీవో అడ్డాకుల శ్రీనివాసులు హాజరయ్యారు. అనంతరం మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. దేశానికి ఆమె చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సాధికారిత పై అవగాహన కల్పించారు. మహిళలు తమ పిల్లలు గ్రంథాలయాన్ని సందర్శించేలా ప్రత్యేక బాధ్యతతో వ్యవహరించి తద్వారా పిల్లలకు పఠనాసక్తిని కల్పించాలని తద్వారా తమ పిల్లలకు బంగారు భవిష్యత్తు చేకూర్చి సమాజాభివృద్ధికి పాటుపడాలని కోరారు. వచ్చిన వక్తలకు గ్రంథాలయాధికారి బషీర్ అహమ్మద్ శాలువ మరియు మెమెంటోలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు శ్రీరాములు, యాగంటయ్య, సుబ్రహ్మణ్యం, సాలమ్మ, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ విద్యార్థుల క్షేత్ర ప్రదర్శన

బనగానపల్లె, నవంబర్19, ప్రభాతవార్త:

బనగానపల్లె పట్టణ శివార్లలోని రవ్వలకొండ వద్ద గల ఏపీ మోడల్‌స్కూల్ 9,10 మరియు ఇంటర్ విద్యార్థులు ప్రిన్సిపాల్ సి.హెచ్.రామలక్ష్మి ఆధ్వర్యంలో క్షేత్ర ప్రదర్శనలో భాగంగా బనగానపల్లె పట్టణంలోని వాసవి పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామలక్ష్మి మాట్లాడుతూ ఇందులో భాగంగా రకరకాల ల్యాబ్‌లను పరిశీలించి విజ్ఞానం పొందడం జరిగిందన్నారు. ఈ మేరకు సహకరించిన వాసవి పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు దశరథరెడ్డి, షరీఫ్, వృత్తి అధ్యాపకులు మహేష్ బాబు యాదవ్, రవిలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి కార్తీక వనభోజన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

హోళగుంద, నవంబర్19, ప్రభాతవార్త: ఈనెల 24వ తేదిన జరిగే ఆంధ్రప్రదేశ్ బోయ వాల్మీకి సంఘం ఏపీవీబీఎస్ ఆధ్వర్యంలో బోయ వాల్మీకి కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏపీవీబీఎస్ మండల అధ్యక్షులు డిబ్బి తిక్కస్వామి, ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్లార్తి అర్జున్, ఎర్రిస్వామి, శ్రీరంగడులు అన్నారు. ఈ మేరకు వాల్మీకి సర్కిల్ నందు వారు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలోని బోయ, వాల్మీకి కార్తీకమాస వనభోజన కార్యక్రమం ఆలూరులోని బెల్లంగుండ ఆంజనేయస్వామి దేవాలయం నందు ఉంటుందని హోళగుంద మండల వాల్మీకి పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోవెలతోట రంగన్న, రారాయి సిద్దు, కృష్ణ, అశోక్ బుద్దన్న, గోరేష్, మహేష్, బసవరాజు, డెడ్డి సిద్ద, వంగవాగిలి తిమ్మప్ప, పెద్దహోటా రాము, చెన్నయ్య, మల్లి, షణ్ముఖ తదితరులు పాల్గొన్నారు.

బందార్లపల్లె ఉపాధి పనుల పై గ్రామసభ

కొలిమిగుండ్ల, నవంబర్19, ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల పరిధిలోని బందార్లపల్లె గ్రామ సచివాలయంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పై గ్రామసభ నిర్వహించారు. ఈ మేరకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పనుల గుర్తింపు పై మంగళవారం గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామసభకు ముఖ్య అతిథిగా గ్రామ టీడీపీ నాయకుడు కల్యాణ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి పనులపై గుర్తింపు కార్యక్రమాన్ని గుర్తించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఉపాధి పనుల పై చర్చించి పనులను గుర్తించారు. ఉపాధి పనుల అధికారి సంజీవరాయుడు, బాలరాజు, భారతి, గ్రామ సచివాలయ సిబ్బంది, వీఆర్వో రవితేజా, సుధాకర్, మధు, రవికుమార్, గణేష్, మహిళా పోలీస్ విజయలక్ష్మి, ధనలక్ష్మి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారులు రైల్వే ప్రాజెక్టులు పరిశ్రమల భూసేకరణ పూర్తి చేయండి

నంద్యాల, నవంబరు 19,ప్రభాతవార్తప్రతినిధి

జిల్లాలో జాతీయ రహదారులు రైల్వే ప్రాజెక్టులు పరిశ్రమలు భూసేకరణకు సంబందించి ప్రతిపాదనలు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు రాజకుమారి రెవెన్యు అదికారులను అదేశించారు. మంగలవారము తనచాంబరులో పెండింగులో ఉన్న భూసేకరణపై జేసి కలెక్టరు విష్ణుచరన్‌తో కలిసి రెవెన్యూ అదికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ340సి ప్యాకేజి4కింద నందికోట్కూరు, జుపాడుబంగ్లా, పాములపాడు, అత్మకూరు మండలాలు మీదుగా వెళ్లె రహదారి భూసేకరణకు సంబందించి 39 ఎకరాలకు సంబందించిన క్లెయిమ్స్ సంబందిత మండల తహశీలుదారుల నుండి క్లెయిమహ్సు తెప్పించుకుని నిశితంగా పరిశీలించి ప్రతిపాదనలు పంపాలని అర్డిలను అదేశించారు.అలాగే 1.98 కిమీ సంబందించిన అడ్డంకులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సంబందిత వ్యక్తులను సంప్రదించి త్వరితగతిన పూర్తి చేయాలని అర్డిఓలు తహశీలుదారులను అదేశించారు. 167 ఒకటవ ప్యాకేజి కింద (నంద్యాలపుండి జమ్మలమడుగువరకు) నంద్యాల గోస్పాడు దొర్నిపాడు,కోవెలకుంట్ల ఉయ్యాలవాడ, సంజామల మండలాల మీదుగా వెళ్లె రహదారి సంబందించిన క్లెయిమ్స్ అవార్డ్స్ పాసయ్యాయని త్వరితగతిన సంబందిత క్లెయిమ్స్ తెప్పించుకుని భూమి రాశి పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని కలెక్టరు అదేశించారు.167కె ప్యాకేజి4కింద కొత్తపల్లె అత్మకూరు నంద్యాల మండాలలో పెండింగులోఉన్న క్లెయిమ్స్ కూడా పాసయ్యాయని త్వరితగతిన సంబందిత క్లెయిమ్స్‌ను భూమి రాశి పోర్టల్ అప్లోడ్ చేయాలని కలెక్టరు అదేశించారు.3140బికింద బేతంతచెరల్లఓన్ మండలాల్లో 2.18 కిమీల పరిదిలో పెండింగులో ఉన్న క్లెయిమ్స్‌ను సంబందిత తహశీలుదారుల నుండి నివేదికలు తెప్పించుకుని పూర్తిచేయాలని డోన్ అర్డివోను కలెక్టరు అదేశించారు.గుంటూరు గుంతకల్ డబల్ రైల్వే లైనింగ్‌పనులకు సంబందించినర భూసేకరణను వెంటనే పూర్తి చేసి పంపాలని కలెక్టరు అదేశించారు.జాతీయ రహదారుల భూసేకరణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతివారము జిల్లా కల్టెర్లతో వీడియో కాన్సురెన్సు నిర్వహించి వివరనాలు తెలుసుకుంటున్నారని ఇందుకు సంబందిత భూసేకరణలో ఎలాంటి జాప్యం చేకుండా వార వారం ప్రగతి కనపరిచేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యు అదికారులను కలెక్టరు అదేశించారు.

మార్చి చివరి వరకు ఎల్లెల్సీ సాగునీరు

- గోనెగండ్ల సెక్షన్‌లో 7200 ఎకరాలు సాగు

- వేరుశనగ,మొక్కజోన్న,సజ్జ సాగుకు రైతులు సిద్ధం

గోనెగండ్ల, నవంబరు, 19,ప్రభాతవార్త

తుంగభద్ర దిగువ కాలువ నీరు గోనెగండ్ల సెక్షన్‌కు వచ్చే ఏడాది మార్చి చివరి వరకు నీరు విడుదల అవుతుందని గోనెగండ్ల సెక్షన్ ఎల్లెల్సీ ఉదయ్ భాస్కర్ తెలిపారు. గోనెగండ్ల సెక్షన్‌లో తుంగభద్ర దిగువ కాలువ కింద 7900 ఎకరాలు సాగు కావాల్సి ఉంది.అయితే 7200 ఎకరాల వరకు సాగు కావచ్చునని ఆయన తెలిపారు.నీరు మార్చి చివరి వరకు విడుదల అవుతుందని అధికారులు ప్రకటించడంతో ఆయకట్టు రైతులు పంటలను సాగు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారన్నారు.ఈ ఏడాది ఎల్లెల్సీ కింద వేరుశనగ,మొక్కజోన్న,సజ్జ తదితర పంటలు సాగు చేసుకోవాలని కోరారు.రైతులు ఇతర విషయాల కోసం ఇరిగేషన్ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

ఆదోని,నవంబరు 19,ప్రభాతవార్త

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు అఖండ,జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జునలు అన్నారు. మంగళవారం పిడిఎస్‌యు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పట్టణంలోని ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తినే మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేదన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు సన్నబియ్యం పంపిణీ చేస్తామని చెప్పి నాణ్యత లేని బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారన్నారు. దీనివల్ల విద్యార్థులు తినే భోజనంలో నాణ్యత లేని కారణంగా విద్యార్థులు తినడానికి ఇష్టపడకుండ ఇళ్ల దగ్గర నుంచి క్యారేజీలు తీసుకొస్తున్నారన్నారు. కానీ ప్రతి స్కూల్ యాజమాన్యం మాత్రం స్కూల్‌లో ఎంతమంది ఉంటే అంతమందికి అటెండెన్స్ వేసి బిల్లులు పెట్టుకుని కాసులను సొమ్ము చేసుకుంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తామని చెప్పి అమలు చేయలేదన్నారు. ఇప్పటికైనా అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రసూల్, మల్లి, ఉల్లేష్, ఉమేష్ పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రతతో వ్యాధులు దూరం : ఈఓఆర్‌డి శ్రీహరి

తుగ్గలి,నవంబరు 19,ప్రభాతవార్త

వ్యక్తిగత శుభ్రతతో వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని ఈఓఆర్‌డి శ్రీహరి పేర్కొన్నారు. మండల కేంద్రమైన తుగ్గలిలో గ్రామ సర్పంచ్ రవి,ఎంపిటిసి రాజులతో కలిసి గ్రామ పంచాయతీ సెక్రటరీలు,రామకృష్ణ కస్తూరిబా పాఠశాలలో మరుగుదొడ్ల దినోత్సవాన్ని నిర్వహించారు. అలాగే రాతన గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ అన్వర్ భాష,పంచాయతీ సెక్రటరీ శివ

రీసర్వే అర్జీలను డిసెంబరు 31లోపు పరిష్కరించాలి..!

- గొర్రెల యూనిట్లను లబ్దిదారులతో ఏర్పాటు చేయించే విధంగా చర్యలు చేపట్టండి..
- ఈక్రాప్ బుకింగ్ ఫిబ్రవరి 15నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి
- ఈ ఏడాది పది పరిక్షలో ఏ విద్యార్థి కూడా ఫెయిల్ అవ్వకూడదు : జిల్లా కలెక్టర్

ఆదోని,నవంబరు 19,ప్రభాతవార్త

రీసర్వే అర్జీలను డిసెంబరు 31లోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్‌భాషా రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని విమల రీజెన్సీలో ఆదోని డివిజన్ రెవెన్యూ ఆఫీసర్స్,ఇతర శాఖలకు సంబంధించిన డివిజనల్ స్థాయి సమీక్ష సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. రెవెన్యూ,పిజిఆర్ఆర్ఎస్ వ్యవసాయ అనుబంధ శాఖలు,ఇంజనీరింగ్,వైద్య,ఆరోగ్యం,విద్య తదితర శాఖలకు సంబంధించిన అంశాలపై కలెక్టర్ జిల్లా,డివిజన్,మండల స్థాయి అధికారులతో లోతుగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రీసర్వేకి సంబంధించి గ్రామసభలు అన్నీ పూర్తి అయ్యాయన్నారు. ఆదోని డివిజన్‌లో 7,482వరకు పిటిషన్‌లు వచ్చాయన్నారు. వీటిని ఎస్ఓపి ప్రకారం డిసెంబరు 31లోపు పరిష్కరించాలన్నారు. తహశీల్దార్లు గ్రామాల వారిగ షెడ్యూల్ రూపొందించుకుని ఒకరోజు ముందు నోటీసులు ఇచ్చి గ్రామాలకు వెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చిన అర్జీలలో మ్యూటేషన్ కేసులు ఉంటే దగ్గర ఉండి వారితో దరఖాస్తు పెట్టించి వాటిని పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే వివిధ అంశాలకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను,రెవెన్యూ శాఖకు సంబంధించిన పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్‌లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్సి,ఎస్టి అత్యాచార కేసులకు సంబంధించి క్యాస్ట్ వెరిఫికేషన్ రిపోర్టు అడుగుతున్న సందర్భంలో వారంలోపు వెరిఫై చేసి రిపోర్టును పంపాలని కలెక్టర్ సూచించారు. నేషనల్ లైవ్లీ హుడ్ మిషన్ పథకం కింద మండలానికి రూ.10లక్షలు విలువ కలిగిన 2 గొర్రెల యూనిట్లను లబ్దిదారులతో ఏర్పాటు చేయించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎంపిడిఓలను ఆదేశించారు. అలాగే వ్యవసాయానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఈక్రాప్ బుకింగ్ ఫిబ్రవరి 15వ తేదీ నాటికి పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లను ఆదేశించారు. సంక్షేమ వసతి గృహాల్లో బెడ్‌షీట్‌లను పంపిణీ చేశారా..లేదా..అని సంక్షేమ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్య శాఖకు సంబంధించి ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలో ఏ ఒక్క విద్యార్థి కూడా

ఫెయిల్ అవ్వకూడదని కలెక్టర్ పేర్కొన్నారు. పాస్ కాలేని విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వైద్య శాఖకు సంబంధించి గర్భిణీస్త్రీలను రిజిస్ట్రేషన్ చేయడంలో 100శాతం పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్‌కి సంబంధించి ఎన్ని గ్రామాల్లో క్లోరినేషన్ చేసిన నీటిని అందిస్తున్నారని కలెక్టర్ ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈని ఆరా తీశారు. హనవాలు,పెసలబండ గ్రామాల్లో ఫిల్టర్ బెడ్ సమస్యలు,సౌండ్ బెడ్ సమస్యలున్నాయని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా జిల్లా,మండల పరిషత్,ఆర్‌డబ్ల్యుఎస్ శాఖల నిధులతో ఫిల్టర్ బెడ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి నవ్య, సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్,డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, జిల్లా,డివిజన్,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జాతీయ రహదారుల నిర్మాణాల పూర్తికి సహకరించండి-కలెక్టరు

నంద్యాల, నవంబరు 19,ప్రభాతవార్తప్రతినిధి

జాతీయ రహదారుల నిర్మాణాలపూర్తికి ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారికోరారు. మంగళవారము పాములపాడు మండలంలోని 340సి జాతీయ రహదారి (కర్నూలునుండి దోర్నాల) నిర్మాణ పనులను జేసి విష్ణుచరణ్ జతీయ రహదారుల అదికారుల బృందముతో కలిసి కలెక్టరు పర్యవేక్షించారు.ఈ సందర్భముగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ 340సి నాల్గు లైనుల జాతీయ రహదారి నిర్మానాలకు సంబదించిరహదారుల నిర్మాణాలవిస్థరణలో బాగంగా కొన్ని ప్రదేశాల్లో జాతీయ నాయకుల విగ్రహాలు ప్రార్థనాలయాలు గృహాలు స్టకచర్లు తదితర నిర్మాణాలకు సంబందించిన క్లైయిమ్స్‌ను కూడా భూమి రాశి పోర్టల్‌లో అప్లోడ్ చేశామని వారం రోజుల్లో సంబందిత నిర్మాణదారులకు నష్టపరిహారము చెల్లించిన వెంటనే సంబందిత భూములను స్వాదీనము చేసుకుని యన్‌హెచ్ అదికారులకు అప్పగించి రహదారి నిర్మాణ పనులు వేగవంతము చేస్తామన్నారు. జాతీయ రహదారుల నిర్మాణాల పూర్తికి క్లైయిమ్స్‌దారులుతోపాటు ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టరు కోరారు. జాతీయ రహదారులనిర్మాణాల పూరిత్కఇ 2025అక్టోబరు మాసం వరకు సమయం ఉందని అయినప్పటికిసంబందిత కాంట్రాక్టర్లు 2025 మార్చి నాటికి పూర్తి చేసి ఇచ్చేందుకు అంగీకరించినట్లు కలెక్టరు చెప్పారు. ఈజాఈయ రహదారి పనుల పూర్తియితే కర్నూలు,. నంద్యాల ప్రకాశంజిల్లాలకు మంచి రవానా సౌకర్యము ఏర్పదుతుందన్నారు. అలాగే రాష్ట్ర రాజదాని అమరావతి వెళ్లేందుకుకూడా ఈ రోడ్డు ప్రయాణికులకు సౌకర్యముగా ఉండడముతో పాటు తక్కువ సమయంలో సుదూర ప్రాంతాలకు

వెళ్లె అవకాశము ఉంటుందని కలెక్టరు చెప్పారు. నందికోట్కూరు జూపాడుబంగ్లా పాములపాడు, అత్మకూరు మండలాల్లో స్టక్చర్లు కోల్పయిన వారందరికి చట్టప్రకారము నష్టపరిహారము ఖచ్చితంగా చెల్లించేందుకుజిల్లా యంత్రాంగము త్రప్యేక శ్రద్ధ తీసుకుంటుందని కలెక్టరు వెల్లడించారు. అత్మకూరు రెవ్యు డివిజన్ అదికారి నాగజ్యోతి సంబందిత మండల తహశీలుదార్లు కలెక్టరకు వెంట ఉన్నారు.

ఇన్‌చార్జ్ సబ్‌రిజిస్ట్రార్‌గా.. శ్రీనివాసులు బాధ్యత స్వీకరణ

బనగానపల్లె, నవంబర్19, ప్రభాతవార్త:

బనగానపల్లె పట్టణంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నందు ఇన్‌చార్జ్ సబ్‌రిజిస్ట్రార్‌గా శ్రీనివాసులు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సబ్‌రిజిస్ట్రార్ శ్రీధర్ గుప్తా ససె ్పండ్ కావడంతో ఉన్నతాధికారులు జిల్లా సబ్‌రిజిస్ట్రార్ కారా ్యలయంలో పనిచేస్తున్న శ్రీనివాసులును బనగానపల్లె ఇన్‌చార్జ్ సబ్‌రిజిస్ట్రార్‌గా నియమించింది. దీంతో ఆయన కార్యాయలంలో సబ్‌రిజిస్ట్రార్‌గా బాధ ్యతలు చేపట్టారు.

గోదామును తనిఖీ చేసిన.. ఆర్డీవో భరత్ నాయక్

ఆలూరు రూరల్, నవంబర్19, ప్రభాతవార్త:

ఆలూరు మండల కేంద్రంలోని పౌరసరఫరాల గోదామును మంగళవారం ఆర్డీవో భరత్ నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ మేరకు నిత్యవసర వస్తువులకు సంబంధించి రికార్డులను ఆయన పరిశీలించారు. మార్కెట్‌లో నిత ్యవసర వస్తువుల ధరలు పెరగడంతో ప్రభుత్వం వీటిని నియంత్రించేందుకు కొన్ని వస్తువులను రేషన్ షాప్‌ల ద్వారా సరఫరా చేయాలని నిర్ణయించింది. నిత్యవసర వస్తువులను ఇచ్చేటప్పుడు తూకంలో తేడా వస్తే అలాంటి రేషన్‌షాప్‌ల పై చర్యలు తీసుకుంటామన్నారు. నియోజకవర్గంలో నాలుగు మండలాలకు సంబంధించిన రావాల్సిటువంటి బియ ్యం, కందిపప్పు, పంచదార, రాగులు, మంచి నూనె ఎన్ని వచ్చాయని పౌరసరఫరాల శాఖ ఆర్ఐ బసవన్న గౌడ్‌ను అడుగుతూ డీలర్లు సరైన సమయంలో తీసుకొని పోతున్నారా లేదా ఎందుకు లేటుగా తీసుకుపోతున్నారు అని అడిగి కొంత మంది డీలర్లకు షాప్ లేకపోవడం వల్ల లేటుగా తీసుకుపోతున్నారని చెప్పుకొచ్చారు. షాపులు ఉన్నవారికి మాత్రమే సరుకులు పంపించాలని షాప్‌ల పేరుతో బోర్డులు ఏర్పాటు చేయాలని ఆర్ఐకి సూచించారు. బోర్డులు ఏర్పాటు చేయకపోతే వారి పై చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే కొంత మందికి ప్రజలకు అందించాల్సిన బియ్యం, కందిపప్పు ఆలూరులో కొంత మంది డీలర్లు బ్లాక్‌లో అమ్ముకుంటున్నారని నా దృష్టికి వచ్చిందని అలాంటి వారిని ఉపేక్షించేదిలేదన్నారు. మును ్ముందు ఇలాంటి జరగకుండా చర ్యలు తీసుకోవాలని తహసీల్దార్ గోవింద్ సింగ్, డిపూ ్యటీ తహసీల్దార్ విజయ్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెనూ ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ శిక్షణ ప్రారంభం

: మదరసా కమిటి అధ్యక్షుడు ఎంఏ రషీద్ ఆధ్వర్యంలో శిక్షణ కేంద్రం

ఆత్మకూరు,నవంబర్19,ప్రభాతవార్త: పట్టణంలోని పెద్ద మదరసా, మీదన తుల్ ఉల్లూమ్ అరబిక్ కళాశాలలో విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా కృషి చేస్తామని మదరసా కమిటి అధ్యక్షుడు ఎంఏ రషీద్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని మదరసా అరబిక్ కళాశాలలో కంప్యూటర్ శిక్షణ కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగాఏర్పాటు చేసిన సమావేశంలో కమిటి అధ్యక్షుడు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు టెక్నాలాజిని నేర్పించే విదంగా కంప్యూటర్ శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ శిక్షణ 6నెలల పాటు విద్యార్థులకు అందించి అరబిక్ కళాశాలలో చదివే ప్రతి విద్యార్థికి శిక్షణలో నైపుణ్యం కలిగిన వారికి సర్టిపికేట్‌లు అందిస్తామని వివరించారు. ప్రస్తుతం కళాశాలలో 8 కంప్యూటర్‌లు ఏర్పాటు చేసి ప్రతిరోజు కంప్యూటర్ ఫ్యాకల్టీ చేతుల మీదుగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముర్తుజా, మౌళాన, మదరసా కమిటి ఉపాధ్యాక్షులు అబ్దుల్ వహాబ్, సెక్రటరి మస్తాన్‌వలి, సోఫిసా, ఎన్‌టి హఫిజ్ సాహెబ్, వైసిపి మైనార్టీ పట్టణ అధ్యక్షుడు ఎన్ఎస్ సయ్యద్‌మీర్, మదరసా ఉపాధ్యాయులు, కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానము కలిగి ఉండాలి : యస్‌పి

నంద్యాల, నవంబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:

కంప్యుటరు కాలంలో ప్రతి ఒక్కరు సాంకేతిక పరిజ్ఞనము కలిగి ఉండాలని వాటివల్ల వలు ప్రయోజనాలు ఉన్నాయని జిల్లా యస్‌పి అదిరాజ్‌సింగ్ రాణా చెప్పారు. మంగళవారము నంద్యాల పట్టఱణ శివారుల్లో ఉన్న రాజివ్ గాందీ మెమోరియల్ ఇంటర్‌నేషనల్ స్కూలో విద్యార్థులతో విజ్ఞానంతో కూడిన అవగాహనాత్మక చర్చ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్సు హాలు నందు జిల్లా యస్‌పి అదిరాజ్ సింగ్ రాణా నిర్వహించారు. ఈ అవగాహన్మాతదక చర్చ కార్యక్రమంలో యస్‌పి విద్యార్థినీ విద్యార్థులతో విజ్ఞానంతో కూడిన అసక్తికర విషయాలపై అవగాణ సైబర్ నేరాలు శిశు కార్మిక వ్యతిరేకం సాంకేతికత వినియోగం అవినీతి నిర్మూలన పోలీసుల పాత్ర తప్పుడు వార్తల నివారణ అజాగ్రత్తగా డ్రైవింగ్ మహిళల వేది ంపులు వంటి అంశాలపై చర్చ జరిగింది.ఈ సమావేష అరంభములో పోలీసు అదికారి సైబర్ నేరాలు గురించి సైబర్ నేరస్తుల చేతిలో మోసపోతే 1930 అనే టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ చేయాలని అవగామన కల్పించారు. విద్యార్థులు ఇంటిర్నెట్లో భద్రతా చర్యలు మరియు సైబర్ మోసాలపై ప్రశ్నలు అడిగారు అదికారి ప్రాక్టికల్ సలమాలు ఇచ్చి ఇటీవల సైబర్ మోసాల ఉదాహరణలను పంచుకుని అన్‌లైన్‌లో అప్రమత్తత అవసరాన్ని వివరించారు. సాంకేతికత వినియోగం దాని లాబాలు గురించి మాట్లాడుతూ అదే సమమంలో దుర్వినియోగము ప్రమదాల గురించి హెచ్చరించారు. పోలీసులు నేరాలను చేదించ,డానాకి సాంకేతికతను ఎలా ఉపయోగిసా ్తరో ఉదాహరణలతో వివరించారు.సమాజం మరియు పోలీసుల మద్య మంచి సంబందాలు ఎలా అవసరమో విద్యార్థులకు తెలియ చేస్తూ శాంతి భద్రతలో పోలీసుల పాత్ర గురి ంచి వివరించారు. సమాజంలో సోషిల్ మీడియా వేదికగా మరియు ఇతరత ప్రసారామాద్యమాల ద్వారా వచ్చే తప్పుడు వార్తల గురించి ప్రమాదాలను వివరించి ఏదైనా సమాచారాన్ని పంచేముందు సరిచూసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలపట్లజాగ్రత్తగా ఉండాలని సురక్షిఒత ప్రయాణం పట్ల అవగాహన కల్పించారు. మహిళల వేదింపులకు గురైతే హెల్ప నంబర్లు 100,112 కు కాల్ చేసి పోలీసు వారిని అశ్రయించాలని వివరించారు. పోలీసు అదికారి సమంలో జవాబు దారితనాన్ని పెంచడానాకి విద్యార్థులను ప్రోత్సహించి సమస్యల పరిస్కారంలో పోలీసుల మద్దత్తు ఉంటుందని హామీ ఇచ్చారు.అవగాహన అనేది సమాజాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించాలొ అని జిల్లా యస్‌పి అన్నారు. ఈ రోజు సమావేషము వల్ల పోలీసుల పనితీరుపై మాకు అవగాహణ పెరిగిందని అర్‌జియం విద్యార్థులు అబిప్రాయపడ్డారు.ఇలాంటి సమావేషాలు పోలీసులు మరియు యువత తరగతుల మద్య నమ్మకాన్ని పరస్పర గౌరవాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయిఈకార్యక్రమంలో జిల్లా యస్‌నితో పాటు అర్‌జియం ప్రిన్సుపల్ గాయిత్రి ఉపాద్యాయులు సర్పరాజ్ అనిత,మరియు స్వరూప్ తదితరులు పాల్గొన్నారు,

పశ్చిమ ప్రాంత వలసలు పాలకులకు పట్టవా..!

- ఉపాధి హామీ పథకం నిర్వీర్యానికి ప్రభుత్వాలు కుట్ర
- వలసలు నివారించడంలో పూర్తిగా విఫలం
- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి వెంకటేశ్వర్లు

పెద్దకడుబూరు,నవంబరు 19,ప్రభాతవార్త

పేదప్రజలను ఆదుకునే మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేసేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయని,పశ్చిమ ప్రాంత ప్రజల వలసలు పాలకులకు పట్టవా అని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి వెంకటేశ్వర్లు వెంకటేశ్వర్లు వివమర్శించారు. మంగళవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా స్థాయి విస్తృత సమావేశం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ అధ్యక్షతన జరిగింది. ముందుగా వ్యవసాయ కార్మిక సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఏడాది కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో ప్రజలు ఉపాధి కోసం సుదూర ప్రాంతాలకు వలసలు వెళుతున్నా ప్రభుత్వానికి ఏమాత్రం పట్టడం లేదన్నారు. పనులు కల్పించి వలసలు నివారించాల్సిన ప్రభుత్వం ఆ వైపుగా చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. వలసలు వెళ్లిన ఈ ప్రాంత ప్రజలు చాలామంది ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వానికి ఏమాత్రం పట్టలేదన్నారు. ఇక్కడి ప్రజాప్రతినిధులు కూడా పశ్చిమ ప్రాంత అభివృద్ధి గురించి ఎక్కడా మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎప్పుడు నెరవేరుస్తుందో ప్రజలకు తెలియజెప్పాలన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని చెప్పుకునే కూటమి ప్రభుత్వం దానిపై స్పష్టత ఇవ్వలేదన్నారు. మోడీ విధానాలను అమలు చేసేందుకే తప్ప ప్రజలకు ఒరిగిందేమీలేదన్నారు. పేదలకు నష్టం చేసే ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ చట్టం తీసుకురావాలనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచన విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు లింగన్న,బాలకృష్ణ, ఉపాధ్యక్షులు తిక్కన్న,రామాంజనేయులు,నాయకులు పరమేష్, హనుమంతు, ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు హృదయాన్ని విశాలంగా పెట్టుకోవాలి

: భూమిమీద మనమే ఉంటామనీ ఎప్పుడు అనుకోవద్దు
– హిందూధర్మ పరిరక్షణ కర్త రాధామనోహర్ దాసు

పగిడ్యాల, నవంబరు 19,ప్రభాతార్త : ప్రతి ఒక్కరు హృదయాన్ని విశాలంగా పెట్టుకోవాలనీ, భూమిమీద మనమే ఉంటామనీ ఎప్పుడు అనుకోవద్దని తిరుపతి హిందూ ధర్మ పరిరక్షణ కర్త రాధా మనోహర్‌దాసు అన్నారు. కార్తీక వనభోజన మహోత్సవానికి వచ్చిన సందర్భంగా పగిడ్యాలలో బుధవారం ఆయన మాట్లాడుతూ జీవితానికి మరిచిపోకుండాఎప్పుడూ తలుచుకునే లాంటివి మన పొందిన అనుభూతులు ఆలాంటి అనుభూతులు ఆనందంతో సంతోషంతో ఎలాగో మన పెద్దలు నేర్పించారు గుర్తుపెట్టుకోవాలన్నారు.

మంత్రాన్ని అక్షరంగా మార్చేవచ్చునీ పిచ్చిమొక్కలంటారు ప్రతి మొక్కలో ఔషదంవుంది తేలువిషంలోకూడా ఔషదం వుంటుందనీ తెలుసుకోవాలన్నారు. ప్రతి మంత్రం అక్షరమేనీకు తెలుస్తే వాడటంరావాలనీ ప్రతిఅక్షరం మంత్రమే నీకు తెలిస్తే, అదేవిధంగా ప్రతి చెట్టు, ప్రతివ్యక్తి ఉపకారేనీకు తెలిస్తే ఎలా వాడాలో అక్షరాలు తెలియాలి, ఎలావాడాలో ఔషదం తెలియాలన్నారు. ఎలా వినియోగించుకోవాలో వ్యక్తుల విషయంలో తెలియాలన్నారు.ఉన్నది ఉన్నట్లు నిజం చెప్పాలి ఒక సారి కుదరదుకదా తెలియకపోయినా నిజం చెప్పకపోతే తరువాత తరం ఏమవుతుందోఅది తెలియాలన్నారు. కార్తీక సోమవారం సంతోషంగా ఉల్లాసంగా ఉత్సాహంగా పుణ్యదినం రోజు ఇలా జరుపుకుంటు న్నామంటే ఇదంతా ఎందరో త్యాగఫలితమే అన్నారు.శ్రీశైలం వెళ్లిచూడండి ఎందరో రెడ్లు తలలు మల్లన్నకోసం, దేవాలయం నిలబడాలి,దేవాలయం నిలబడితే ఎమవుతుంది ధర్మ నిలబడుతుందన్నారు. దేవాలయం కూలిపోతుందంటే సమాజం కూలిపోయినట్లు, దేవాలయం నిలబెట్టటకోవాలన్నారు.పగిడ్యాల ఉమామహేశ్వరస్వామిఆలయం 9పశదాబ్దం లో నిర్మించారు.నిలబెట్టుకోవడం కోసం బొగ్గుల శివారెడ్డి నాకెందుకు అనుకోనివుంటే మనమందరం ఆలయ ప్రాంగణంలో కూర్చునేవారం కాదనీ శివారెడ్డిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాననీ అన్నారు. ఈదేశం ఉందంటే కారణం ఈదేశంలో మన పూర్వీకులు మనకు ఇచ్చిన సంపద మన సంస్కృతి మన సాంప్రదాయం మనదేవాలయాలు అనీ రాధామనోహర్‌దాసు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ అధ్యాత్మిక వేత్తలు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు స్పెషల్ రైల్లు-యంపి

నంద్యాల,నవంబరు 19,ప్రభాతవార్తప్రతినిది

శబరిమల స్పెషల్ ట్రైన్సు నంద్యాల మీదుగా జిల్లా అయ్యప్ప దీక్షస్వాముల కోసం కేంద్రరైల్వే శాక నడుపుతుందని నంద్యాల జిల్లా అయ్యప్ప స్వాములు ఉపయోగించుకోవాలని యంపి బైరెడ్డి శబరి సూచి ంచారు. అందులో బాగంగా ట్రైన్ నెంబరు 17147-07148 మచిలీపట్నము కొల్లం వయా నంద్యాల డిశంబరు 23, 30 వతేదిలో నంద్యాలలో రాత్రి 8.45నిమిషాలకు చేరుకుని కొల్లంకి మరుసటి రోజు రాత్రి 9.30కు చేరుకుంటుందిన అలాగే కొల్లంలో 25డిశంబరు ,01 జనవరి ఉదయానే 2.30కిగంటలకు బయలుదేరి నంద్యాలకు మరుసటి రోజు ఉదయంయ 2.30కు చేరుకుంటుందని ఈ రైలు నంద్యాల జిల్లా అయ్యప్ప స్వామి భక్తులకు చాలా ప్రయోజనము అలని యంపి చెప్పారు. స్వామి మాల దరించిన వారు ఈ రైలు సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని అమె సూచించారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

కర్నూలు మున్సిపల్, నవంబర్ 19, ప్రభాతవార్తః

నగరపాలక చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అధికారులను అదేశించారు. మంగళవారం చెక్‌పోస్టు సమీపంలోని మారుతీనగర్ నందు రూ.50 లక్షలతో నిర్మిస్తున్న సిసి రహదారి పనులను కమిషనర్ పరిశీలించారు. ఈసందర ్భంగా కమిషనర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులు నాసిరకంగా ఉంటే సంబందిత వారిపై చర్యలు తప్పవని ప్రజాధనం వృదా చేస్తే సహించేది లేదన్నారు. అనంతరం స్థానికులు కమిషనర్‌తో మాట్లాడారు. మారుతినగర్, హౌసింగ్‌బోర్డు కాలనీ, తదితర కాలనీలకు సంబంధించి మురుగు కాల్వలను ప్రధాన డ్రైనేజీ కాల్వలకు అనుసంధానం చేయాలని స్థానికులు తెలపగా ప్రతిపాదనలు తయారుచేయాలని కమిషనర్ అధికారులను అదేశించారు. ఈకార్యక్రమంలో ఏ ఈ బార్గవి, ఎమ్యూనిటీస్ సెక్రెటరీ రవి పాల్గొన్నారు.

మతం కన్న మానవత్వమే మిన్నా స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా

: కార్తీకమాసంలో శివస్వాములు, అయ్యప్పస్వాములకు అన్నదాన కార్యక్రమం
: మనుషులంత ఒకటే మానవత్వమే మనిషి మనుగడకు పరామార్థం

ఆత్మకూరు,నవంబర్19,ప్రభాతవార్త: అన్ని కులమతాలకు అతితంగా మతం కన్న మానవత్వమే మిన ్న అంటూ స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో శివమాల ధరించిన స్వాములకు అయ్యప్పమాల ధరించిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ మాట్లాడుతూ కులం, మతం అని సోదరబావంగా కలసి మెలసి ఉండాల్సిన చోట కులాల పేరుతో ఐక్యమత్యంను దూరం చేసుకోవడం సరైందికాదని అన్నారు. మతం కన్న మంచి చెడ్డు అనే అంశాలే ముఖ్యమని కోనియడారు. చాటి మనిషిని మనిషిగా ప్రేమించలేని మతం ఎందుకని ప్రశ్నించారు. మనుషులందరు ఒక్కటే అంటూ కులమతాలు చూడకుండా మనిషి మనుగడకు మానవత్వమే పరామార్థం అని అన్నారు. దేవుళ్లు ఎందరు ఉన్న మానవజాతి ఒక్కటే అని వివరించారు. హిందు, ముస్లిం, సిక్కు, ఇసాయి బాయ్ బాయ్ అనే నినాదంతో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఐక్యమత్యంతో కలసి మెలసి ముందుకు వెళ్లే విదంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అంజుమాన్ కమిటి చైర్మన్ అసర్ నూర్‌బేగ్, అసిఫ్‌బేగ్, సయ్యద్ మోటర్ షఫివుల్లా, నయాబ్ సయ్యద్ అసదుల్లా టైగర్‌బాబు, కరీం, ఇంతియాజ్, తదతరులు పాల్గొన్నారు.

కిరాణ కొట్లలో అధిక బెల్లం విక్రయించరాదు..

- ఎక్కువ కొనుగోలు చేసిన వారి వివరాలను తీసుకోవాలి..
- ఎక్సైజ్, ప్రొహిబిషన్ సిఐ భార్గవరెడ్డి వ్యాపారులకు హెచ్చరిక..

కోసిగి, నవంబరు 19, ప్రభాతవార్త

కిరాణం, జనరల్ కొట్లలో బెల్లంను అధికంగా విక్రయించరాదని, ముఖ్యంగా ఒకే వ్యక్తికి 5 కిలోల కంటే ఎక్కువగా బెల్లంను అమ్మరాదని కోసిగి ఎక్సైజ్, ప్రొహిబిషన్ సిఐ భార్గవరెడ్డి వ్యాపారస్తులకు హెచ్చరికలు జారీ చేసారు.. మంగళవారం కోసిగిలో కిరాణ దుకాణాల యజమానులతోఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎక్సైజ్, ప్రొహిబిషన్ డిప్యూటి కమీషనర్ శ్రీదేవి, అలాగే ఎక్సైజ్ జిల్లాసూరింటెండెంట్ సుధీర్‌బాబుల ఆదేశాల మేరకు ప్రతి కిరాణం, జనరల్ స్టోర్‌లలో బెల్లంను అధికంగా విక్రయించరాదని, ముఖ్యంగా దుకాణాల్లోఎక్కవ శాతం బెల్లంను నిల్వ ఉంచరాదన్నారు.. మారుమూల గ్రామాల్లో ఈ బెల్లంతో నాటు సారాను తయారు చేసేందుకు ఈ బెల్లంను ఉపయోగించిసారాను తయారు చేస్తున్నట్లు తెలియడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు..అయితే బెల్లంను ఎక్కువగా కొనుగోలు చేసినట్లయితే వారిపేర్లను, వివరాలను తీసుకుని ఆ సమాచారాన్ని తమకు అందించాలన్నారు.. ఎక్కడైన బెల్లం నిల్వలు ఉన్నట్లు తెలిస్తే వెంటనే తమకు సమాచారంఅందించాలని సూచించారు.. ఈ విషయాలను ప్రతి కిరాణం, జనరల్ స్టోర్స్ యజమానులు తప్పక పాటించి తమ శాఖకు సహకరించాలని కోరారు..కాగా ఎక్కడైన పండుగలు, పబ్బాలు వస్తే బక్షాలు చేసుకునేందుకు అవసరమైన బెల్లంకు ఇలా కళ్లెం వేయడం సరికాదని పలువురు అంటున్నారు.. పండుగలు చేసుకోవాలన్నా, ఇంట్లో ఏదైన శుభకార్యం జరిగినప్పుడు తప్పకుండా బెల్లంతో తీపి వంటకాలు చేయడం పరిపాటి.. అంతేకాకఒక్కొక్కసారి పెద్ద కుటుంబం ఉన్నప్పుడు కానీ, పెద్ద వేడుక